

ధరల మంట





ఐదేళ్లలో రెట్టింపు అయిన నిత్యావసర సరకుల ధరలు

- బియ్యం 25 కిలోల బస్తాపై రూ.400 నుంచి రూ.600 వరకూ పెరుగుదల
- ఒక్కో కుటుంబంపై నాలుగు వేల రూపాయల నుంచి ఆరు వేలు అదనపు భారం
- ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు
- అప్పులు చేయాల్సిన పరిస్థితి
- నియంత్రణలో వైసీపీ సర్కారు విఫలం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

"నిత్యావసర సరకుల ధరలు భారీగా పెరిగిపోయాయి. గడిచిన ఐదేళ్లలో ప్రతి వస్తువు ధర రెట్టింపు అయింది. ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పి... నిత్యావసర సరకులు, ఇతర వస్తువుల ధరలను పెంచి సాధారణ, మధ్య తరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. గతంలో నిత్యావసర సరకులకు నెలకు ఐదు వేల రూపాయలు అయ్యేవి. ఇప్పుడు పది వేలు దాటిపోతోంది. ఆదాయంలో రూపాయి పెరుగుదల లేదు. పైపెచ్చు కరోనా తరువాత జీతాల్లో కోతలు. ఇలా అయితే ఎలా బతకాలో అర్థం కావడం లేదు"

- ఇదీ ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తూ కుటుంబ భారాన్ని మోస్తున్న నగరంలోని హెచ్‌బీ కాలనీకి చెందిన లలితకుమారి ఆవేదన. సాధారణ, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారంతా ధరల పెరుగుదలతో చాలా ఇబ్బందిపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గడిచిన ఐదేళ్లలో నిత్యావసర సరకుల ధరలు రెట్టింపయ్యాయి. ఒక్కో కుటుం బంపై కనీసం నాలుగు వేల నుంచి ఎనిమిది వేల వరకూ అదనపు భారం పెరిగింది. ఏటా పెరుగుతున్న ధరలతో కుటుంబ పోషణ కష్టమవుతోందన్న భావనను అందరూ వ్యక్తంచేస్తున్నారు. నిత్యావసర సరకులతోపాటు పిల్లల ఫీజులు, ఇతర ఖర్చులు భారీగా పెరిగి పోయాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వేతనాలు పెరగకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని శివాజీపాలెం ప్రాంతానికి చెందిన రోహిణి వాపోయారు.

సరకు	నాటి ధర 2018 డిసెంబరు	ప్రస్తుతం
పంచదార	22	48
పెసరపప్పు	70	134
కందిపప్పు	94	186
మినపపప్పు	78	156
బియ్యం	1.000-1100	1.400-1800
గోధుమ పిండి	32	67
ఇడ్లీ రవ్వ	28	45
ఉప్మా రవ్వ	39	60
పామాయిల్	72	95
వేరుశనగనూనె	102	175

భారీగా పెరిగిన ధరలు

గడిచిన ఐదేళ్లలో నిత్యావసర సరకులైన ఉప్పు, పప్పు, వంటనూనెలు వంటి వాటి ధరలు భారీగా పెరిగిపోయాయి. ఐదేళ్ల కిందట ఆయిల్ ధర రూ.72 ఉండగా, ప్రస్తుతం రూ.95 ఉంది. అంటే, కిలోకు 23 రూపాయలు పెరిగింది. గతంలో వేరుశనగ నూనె కిలో రూ.102 ఉండగా, ప్రస్తుతం రూ.160కి చేరింది. పంచదార రూ.22 ఉండగా, ప్రస్తుతం రూ.48కి పెరిగింది. పెసరపప్పు గతంలో కిలో రూ.70 ఉండగా రూ.134కు, కందిపప్పు రూ.94 నుంచి 186కి చేరింది. ఐదేళ్ల కిందట 25 కిలో బియ్యం బస్తా బ్రాండ్‌ను బట్టి రూ.1000 నుంచి రూ.1200 మధ్యలో లభించేది. ప్రస్తుతం రూ.1,400 నుంచి రూ.1,800 మధ్య వెచ్చించాల్సి వస్తోంది. గతంలో మినప గుండ్లు ధర కిలో రూ.78 ఉండగా ప్రస్తుతం 156కు పెరిగింది. వీటితోపాటు అనేక సరకుల ధరలు రెట్టింపు, అంతకంటే ఎక్కువ పెరగడంతో సాధారణ మధ్య తరగతి ప్రజలపై భారం పడుతోంది.

రెట్టింపు అయిన భారం

ధరల పెరుగుదలతో ప్రతి ఇంటిపైనా ఆర్థికంగా భారం రెట్టింపు అయింది. సాధారణ, మధ్య తరగతి కుటుంబాలకు గతంలో నిత్యావసర సరకులకు నెలకు రూ.4 వేల నుంచి ఆరు వేలు ఖర్చయితే, ప్రస్తుతం ఎనిమిది వేల రూపాయల నుంచి రూ.12 వేల వరకు అవుతోంది. సరకులతోపాటు రోజువారీ కొనుగోలు చేసే కూరగాయలు, ఇతరత్రా అన్నింటి ధరలూ పెరిగాయని, మొత్తం నెలకు కనీసం రూ.15 వేలు ఖర్చవుతోందని వెంకోజీపాలెం ప్రాంతానికి ... మిగతా 8వ పేజీలో

నెలకు అదనంగా మూడు వేలకుపైగా ఖర్చు



నిత్యావసర సరకులకు గతంలో నెలకు ఐదు వేల రూపాయల వరకు అయ్యేవి. గడిచిన కొన్నాళ్ల నుంచి పెరిగిన ధరలతో భారీగా వ్యయం పెరిగింది. ప్రతినెలా కూరగాయలు, పప్పులు, ఉప్పులకు తొమ్మిది వేల వరకూ ఖర్చవుతోంది. గ్యాస్, పెట్రోల్ ఖర్చులు కలిపి మరో మూడు వేల వరకూ అవుతున్నాయి. పిల్లల చదువులు, ఇతర ఖర్చులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి. ధరలను అదుపులో ఉంచకపోవడం వల్ల మాలాంటి సాధారణ, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. - **ఎం.లక్ష్మి**, గృహిణి, వెంకోజీపాలెం

పథకాలేమో గానీ ముందు ధరలను అదుపులో ఉంచాలి



నిత్యావసర సరకుల ధరలు చూస్తుంటే భయమేస్తోంది. నిన్న ఉన్న ధర ఈరోజు ఉండడం లేదు. రోజురోజుకూ పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక వస్తువుల ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఆయిల్, పప్పులు ధరలు అయితే మరింత దారుణంగా పెరుగుతున్నాయి. ఆదాయానికి, ఖర్చులకు సంబంధం లేకుండా పోయింది. సొంత ఊరు వదిలి రూపాయి సంపాదించు కోవచ్చన్న ఉద్దేశంతో నగరానికి వచ్చాం. కానీ, పెరిగిన ధరలతో బతకడమే కష్టంగా ఉంది. పథకాలేమోగానీ ముందు నిత్యావసర సరకుల ధరలను అదుపులో ఉంచేందుకు ప్రభుత్వాలు ప్రయత్నించాలి. గతంతో పోలిస్తే నిత్యావసర సరకులకే అదనంగా మూడు వేలు ఖర్చవుతోంది. గ్యాస్, పెట్రోల్ ధరలతో కలిపి మొత్తం రూ.12 వేలు అవుతోంది.

- **వి.భవానీ**, గృహిణి, గాజువాక

గతంలో రూ.5 వేలు సరిపోయేవి, ఇప్పుడు రూ.8 వేలు



ధరలు భారీగా పెరగడంతో గతంతో పోలిస్తే నెలకు అదనంగా మూడు వేలు ఖర్చు అవుతోంది. గతంలో పప్పులు, కూరగాయలకు ఐదు వేల రూపాయలు సరిపోయేవి. ఇప్పుడు ఎనిమిది వేలు దాటుతోంది. అది కూడా జాగ్రత్తగా చూసి కొంటే. పప్పులు వంటి వినియోగాన్ని తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్ ధర రోజురోజుకూ పెరిగిపోతోంది. అలాగే వారానికి ఒకసారి కూరగాయలు తెచ్చేందుకు మార్కెట్‌కు వెళుతుంటా. కనీసం రూ.700 ఖర్చు అవుతోంది. కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి.

- **నమ్మి ధనలక్ష్మి**, గృహిణి, శీలానగర్

ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి



సరకుల ధరల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి. పప్పులు, ఉప్పులు ధరలు కూడా ఆకాశాన్ని అంటుతుంటే సాధారణ, మధ్య తరగతి ప్రజలు ఎలా బతకాలి. ప్రభుత్వాలు ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలకు డబ్బులు వెచ్చించడాన్ని తగ్గించి నిత్యావసర సరకుల ధరలను అదుపులో ఉంచేందుకు యత్నించాలి. ధరల పెరుగుదల వల్ల ఒక్కో కుటుంబం నుంచి నెలకు కనీసం రూ.మూడు వేల నుంచి పది వేలు వరకు అదనంగా ఖర్చవుతోంది. ఈ మొత్తం డబ్బంతా ఏమవుతోంది. తిండి, బట్ట, విద్య, వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణం.

- **ఎస్.అనురాధ**, గృహిణి, అక్కయ్యపాలెం

ధరల తగ్గింపుపై దృష్టిపెట్టాలి



సాధారణ, మధ్య తరగతి ప్రజల ఆదాయంలో పెరుగుదల కనిపించడం లేదు కానీ, నిత్యావసర సరకుల ధరల మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడిచిన ఐదేళ్లలో రెట్టింపయ్యాయి. ఐదేళ్లలో వేతనం పది శాతం కూడా లేదు. ప్రభుత్వాలు పథకాల పేరుతో డబ్బులు పంపిణీ చేయడం కంటే ప్రజలకు ఇబ్బందిగా మారుతున్న నిత్యావసర సరకుల ధరలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలి. ఆ దిశగా పాలకులు ఆలోచన చేయనంతకాలం ప్రజలకు ఇబ్బందులు తప్పవు.

- **బి.రాంబాబు**, ప్రైవేటు ఉద్యోగి

నామినేషన్ల ఉపసంహరణకు నేడే తుదిగడువు

- పోటీలో ఉన్న అభ్యర్థులకు సాయంత్రం ఆరు గంటలకు గుర్తులు కేటాయింపు

విశాఖపట్నం, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): నామినేషన్ల ఉపసంహరణకు సోమవారం తుది గడువు. మధ్యాహ్నం మూడు గంటలలోగా నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు అవకాశం ఉంటుంది. జిల్లాలో గల ఒక లోక్‌సభ నియోజకవర్గానికి 33 మంది, ఏడు అసెంబ్లీ స్థానాలకు 119 మంది నామినేషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. అయితే వీరిలో ఎంత మంది బరిలో ఉంటారు?, ఎంతమంది ఉపసంహరించుకుంటారు? అనేది సోమవారం సాయంత్రం నాలుగు గంటలకల్లా తేలనున్నది. కాగా బరిలో ఉన్న అభ్యర్థులకు సాయంత్రం ఆరు గంటలకు గుర్తులు కేటాయించనున్నారు. అనంతరం పార్లమెంటు స్థానానికి బరిలో ఉండే అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మల్లికార్జున సమావేశం నిర్వహించనున్నారు.

జన కేతనం

- పొలిటికల్ నర్సరీ... పెందుర్తి!
- నర్సీపట్నంలో వారసత్వ రాజకీయాలు

10లో

గంగవరం పోర్టు కార్మికులతో చర్చలు

- యార్డులో ఉన్న కోల్ 40 శాతం స్టీల్‌ప్లాంటుకు తరలించేలోగా డిమాండ్ల పరిష్కారం

- మెయిన్ 3లో

స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరిస్తున్నా పట్టదా?

- జగన్మోహన్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం
- కర్మాగారం నష్టాల్లో ఉన్నట్టు తెలియదంటే... ఇక మీరెందుకు
- రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా పోయింది
- చేతిలో చిప్ప, నెత్తిన కుచ్చుటోపీ మాత్రమే మిగిలాయి
- రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 'ఇండియా' అభ్యర్థులను గెలిపించాల్సిందిగా పిలుపు

విశాఖపట్నం, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నా సీఎం జగన్మోహన్‌రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆదివారం ఉదయం నగర పరిధిలోని అక్కయ్యపాలెంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్టీల్‌ప్లాంటు పరిరక్షణ కోసం పోరాడుతున్న నాయకులకు మూడేళ్లపాటు సీఎం జగన్ అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. ఎన్నికల నేపథ్యంలో నాలుగు రోజుల క్రితం అవకాశం ఇచ్చారని...ఆ సమయంలో స్టీల్‌ప్లాంటు నష్టాల్లో ఉందా?...కార్మిక సంఘ నేతలను

... మిగతా 8వ పేజీలో



అక్కయ్యపాలెంలో ప్రజలకు అభివాదం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల


విశాఖకు అంతర్జాతీయ క్రూయిజ్



నూతనంగా నిర్మించిన టెర్మినల్‌కు ఆదివారం వచ్చిన మొట్టమొదటి అంతర్జాతీయ క్రూయిజ్ నౌక - మెయిన్‌లో

జీవీఎంసీ గెస్ట్‌హౌస్‌గా ఐఏఎస్ అధికారి భవనం

- నెలనెలా రూ.20 లక్షలు అద్దె చెల్లింపు
- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపణ



మాట్లాడుతున్న మూర్తియాదవ్

విశాఖపట్నం, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) నిధులను అధికారులు తమ అస్మదీయులకు అప్పనంగా పంచిపెడుతున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్

... మిగతా 8వ పేజీలో

భవన నిర్మాణాలకు తాగునీరా!?

ఇనార్బిట్‌మాల్ సేవలో జీవీఎంసీ

ప్రతిరోజూ రెండు లక్షల లీటర్లు కేటాయింపు

- భవన నిర్మాణాలకు శుద్ధి చేసిన నీరు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధం
- అయినా ఆరు నెలలుగా కొనసాగుతున్న సరఫరా
- అధికారులకు భారీగా మామూళ్లు అందడమే కారణమని ఆరోపణలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

మన జేబులు నిండితే చాలు, జనం ఏమైపోయినా పర్వాలేదన్నట్టు...అన్నట్టుగా ఉంది జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అధికారుల తీరు. ప్రజలకు సరఫరా చేయాల్సిన నీటిని భవన నిర్మాణ పనులకు ఇచ్చేస్తున్నారు. వేసవి నేపథ్యంలో ఇప్పటికే నగరంలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోంది. అయినప్పటికీ కైలాసపురంలో నిర్మాణంలో ఉన్న ఒక భారీ వాణిజ్య సముదాయానికి అధికారులు గత ఆరు నెలలుగా ప్రతిరోజూ రెండు లక్షల లీటర్ల నీటిని కేటాయిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నగరంలో తాగునీటి కోసం ప్రతిరోజూ 64 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరమవుతుంది. ఆ మేరకు నీటిని ఏలేరు, తాటిపూడి, రైవాడ రిజర్వాయర్ల నుంచి నగరానికి తీసుకొస్తున్నారు. కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, టీఎస్‌ఆర్ రిజర్వాయర్, ఎండాడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లలో శుద్ధి చేసి నగరంలోని వివిధ ప్రాంతాలకు కొళాయిల ద్వారా సరఫరా చేస్తుంటారు. కొళాయి సదుపాయం లేని ప్రాంతాలు, హోటళ్లు, లాడ్జిలు, అపార్టుమెంట్లకు తాగునీరు అవసరమైతే ట్యాంకర్లతో సరఫరా చేసేందుకు వీలుగా ద్వారకా నగర్‌లోని టీఎస్‌ఆర్ రిజర్వాయర్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అక్కడి నుంచి ప్రతిరోజూ ... మిగతా 8వ పేజీలో



టీఎస్‌ఆర్ రిజర్వాయర్‌లో పంప్ వద్ద ట్యాంకర్‌కు నీటిని నింపుతున్న దృశ్యం



ఇనార్బిట్‌మాల్ నిర్మాణ ప్రాంతం నుంచి బయటకు వస్తున్న ప్రైవేటు ట్యాంకర్



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు



జనసేనలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న విష్ణుకుమార్‌రాజు, తదితరులు

వైసీపీ పాలనకు త్వరలోనే ముగింపు

ఉత్తర బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

మురళీనగర్, ఏప్రిల్ 28 ; వైసీపీ అరాచక పాలనకు మరికొద్దిరోజుల్లో ముగింపు పలకనుందని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు అన్నారు. ఆదివారం ఉదయం 51వవార్డు మాధవధార కరెంటు ఆఫీసు దగ్గరి కేఎస్సార్ గ్రీన్ వ్యాలీలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొన్నారు. టీడీపీ 50వ వార్డు అధ్యక్షులు సనపల.వరప్రసాద్, 51వవార్డు జనసేన నాయకులతో కలసి గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ వాసులతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తుని నిర్ణయించే విధంగా మంచి తీర్పు ఇవ్వాలని ఆయన వారికి సూచించారు.

47వవార్డులో ఇంటింటి ప్రచారం

విష్ణుకుమార్ రాజు కుమార్తె దీపిక ఆదివారం 47వవార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. కూటమి పార్టీల నాయకులతో కలసి పలు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. ప్రతి ఓటరుని ఆత్మీకంగా పలకరిస్తు, కరపత్రాలు పంచారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలపై దీపిక ఆరా తీశారు. ఆమె పర్యటన వార్డులో నూతన ఉత్తేజాన్ని నింపింది.

జనసేన పార్టీలో భారీగా చేరికలు

మాధవధార; 49వవార్డు నుంచి వైసీపీ నాయకులు ఆదివారం పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరారు. జనసేన రాష్ట్ర డాక్టర్స్ సెల్ విభాగం అధ్యక్షులు బొడ్డేపల్లి. రఘు, పార్టీ సీనియరు నాయకులు సంకు.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు జనసేన కండువాలు కప్పుకున్నారు. మురళీనగర్ సెక్టార్-8లోని ప్రైవేట్ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తరం బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు ముఖ్యఅతిథిగా హాజరై వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు, రాష్ట్రంలో జగన్ అరాచక పాలనకు ప్రజలు కొద్ది రోజుల్లో ముగింపు పలకనున్నారని అన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కలయిక ఓ చారిత్రక మలుపు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు పి.ఉషాకిరణ్, టీడీపీ నాయకులు దాస్, పవన్, ఎల్లాజీ ఉన్నారు.

కోరాపుట్ బై వీక్లీ రైలు తాత్కాలిక రద్దు

మరికొన్ని రైళ్ల గమ్యం కుదింపు

విశాఖపట్నం, ఏప్రిల్ 28: కోరాపుట్, రాయగడ లైను నాన్ ఇంటర్ లాకింగ్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో విశాఖ-కోరాపుట్ బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ (18512) రైలును ఈనెల 29, మే 3, 6వ తేదీల్లో , తిరుగు ప్రయాణంలోని కోరాపుట్-విశాఖ బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను (18511) ఈనెల 30, మే 4, 7వ తేదీల్లో తాత్కాలిక రద్దు చేసినట్టు సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. కాగా విశాఖ నుంచి కోరాపుట్ వెళ్లే రైలు ఈనెల 28 నుంచి మే ఎనిమిది వరకు విశాఖ నుంచి రాయగడ వరకు, తిరిగి కోరాపుట్ నుంచి విశాఖ రావాల్సిన రైలు ఈనెల 28 నుంచి మే తొమ్మిది వరకు రాయగడనుంచి విశాఖకు నడుస్తుందని పేర్కొన్నారు. రాయగడ, కోరాపుట్‌మధ్యరాకపోకలు తాత్కాలికంగా నిలిపివేస్తామన్నారు.

వలంటీర్లతో వైసీపీ తూర్పు అభ్యర్థి సమావేశం

విశాఖపట్నం, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): విశాఖ తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఆదివారం వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. వైసీపీలో కీలకనేతకు చెందిన కార్యాలయంలో పెదవాల్తేరు, చినవాల్తేరుకు చెందిన వలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు వైసీపీ నేతల గ్రూప్‌లో సమాచారం అందించారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన సమావేశం రెండు గంటల వరకు సాగింది. ఎన్నికలకు సంబంధించి సమావేశంలో చర్చించారని చెబుతున్నారు. అనంతరం వలంటీర్లంతా ఒకేసారి బయటకు రాకుండా నాయకులు జాగ్రత్తలు తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వలంటీర్లతో వైసీపీ అభ్యర్థి సమావేశం ఏర్పాటు చేయడ ంపై కూటమి నాయకులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.

ధరల మంట

... 7వ పేజీ తరువాయి

చెందిన నాగమణి అనే గృహిణి పేర్కొన్నారు. ఆదాయంలో పెరుగుదల లేకపోయినా ఖర్చు మాత్రం పెరిగిందని, ప్రభుత్వాలు నిత్యావసర సరకుల ధరలను అదుపులో ఉంచకుండా ప్రజలపై భారాన్ని మోపుతున్నాయని రామకృష్ణ అనే మెకానిక్ ఆవేదన వ్యక్తంచేశాడు. చాలీచాలని సంపాదనతో కుటుంబాన్ని పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయాడు. ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెబుతూనే, మరోవైపు ధరలను పెంచి అంతకు రెట్టింపు తమ వద్ద వసూలు చేస్తున్నారని లక్ష్మి అనే గృహిణి వాపోయారు.

స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరిస్తున్నా పట్టదా?

... 7వ పేజీ తరువాయి

జగన్మోహన్‌రెడ్డి అడిగారంటే ఆయనకు ఏపాటి శ్రద్ధ, అవగాహన ఉన్నాయో అవగతమవుతున్నాయన్నారు. ఆస్తులు అమ్ముకుని అప్పులు తీర్చుకోండని సూచించారని...మరి సీఎంగా ఆయన ఉండి దేనికని షర్మిల ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంటును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా?...అని షర్మిల ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంటు ఆంధ్రుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని, నష్టాల ఊబిలోకి నెట్టి అంబానీ, అదానీలకు విక్రయించే ప్రయత్నం జరుగుతోందన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే..ఒక్కో నియోజకవర్గానికి కొత్తగా 50 నుంచి 100 వరకు పరిశ్రమలు వచ్చేవని, కానీ, అటువంటి అవకాశం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా పోయిందని, చేతిలో చిప్ప, నెత్తిన కుచ్చుటోపీ మాత్రమే మిగిలాయన్నారు. బిడ్డలు, ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమని, ఈసారి ఆలోచించి ఓటేయాలని సూచించారు. 'గతంలో ఎవరికి ఓట్లేశారు. వాళ్లు ఏం చేశారు. మళ్లీ వేయాలా..? వద్దా..? అన్న ఆలోచన చేయాలి' అని ప్రజలకు షర్మిల సూచించారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధాన్ని వినియోగించి జీవితాలను మార్చుకోవాలన్నారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి ఎంపీగా గెలిపించిన వ్యక్తి ఐదేళ్లలో ఒక్కసారైనా విశాఖ ప్రజలు, వారి హక్కులు కోసం, విశాఖ మేలు కోసం పోరాడారా..? అని షర్మిల ప్రశ్నించారు. విశాఖ అభివృద్ధికి కృషిచేసే వారినే ఎన్నుకోవాలని సూచించిన షర్మిల.. ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు. సమావేశంలో విశాఖ ఎంపీ అభ్యర్థి పులుసు సత్యనారాయణరెడ్డి (సత్యారెడ్డి), కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్జపర్తి శ్రీనివాసరావు మాట్లాడారు. ఇండియా అభ్యర్థులు లక్కరాజు రామారావు, అడ్డాల వెంకట వర్మరాజు, వాసుపల్లి సంతోష్, విమల, జగ్గునాయుడుతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న సంత్ నిరంకారి సభ్యులు

మహారాణిపేట, ఏప్రిల్ 28: సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మహారాణిపేటలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో బాబా గురుబచన్ సింగ్ పావన స్మృతితో మానవ ఏకత్వ దినం పురస్కరించుకుని ఏర్పాటుచేసిన శిబిరంలో వందలాది మంది పాల్గొని రక్తదానం చేశారు. సంత్ నిరంకారి సంస్థ 1986 నుంచి ఏటా ఈ రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో ప్రేమ్ మార్పురి తో పాటు సేవాదళ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జూట్ బ్యాగుల తయారీపై శిక్షణ

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 28: ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు, విభిన్న ప్రతిభావంతులకు జూట్ బాగులు తయారీ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక 43వ వార్డు జగన్నాధపురంలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు వ్యవస్థాపకురాలు సుచిత్ర తెలిపారు. రోజుకు మూడు గంటల చొప్పున రెండు వారాలు శిక్షణ ఉంటుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి సేవ ద ఎర్త్ అనే కాన్సెప్ట్‌తో ఈ శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణానంతరం యూనిట్ ఏర్పాటుకు అవసరమైన అంశాలను వివరిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 93479 73327, 0891 2597777 ఫోన్లను సంప్రదించాలని కోరారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



శిభిరంలో వైద్యుల బృందం, సహాయకులు

మురళీనగర్, ఏప్రిల్ 28 ; మురళీనగర్ వాకర్స్‌క్లబ్ నిర్వహణలో ఆదివారం ఉచిత వైద్య సేవల శిబిరం నిర్వహించారు. ఏబీ మెడికల్ సర్వీసెస్ వైద్యులు, సహాయకులు హాజరైన వారికి వైద్య పరీక్షలు చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన 154 మందికి ఈసీజీ, 2డీ ఎకో గుండె పరీక్షలు చేసుకున్నట్లు వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి తెలిపారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ ఎ.పృధ్వీరాజ్ పరీక్షలు చేసి, అనంతరం పలు సూచనలు చేశారు. నిత్యం వ్యాయామం, సరిపడా నిద్రపోవడం, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. శిబిరంలో చర్మ సంబంధిత సమస్యలపై వైద్యులు సిరి పరీక్షలు చేశారు. శిబిరంలో డాక్టర్లు రవి, దిలీప్, వాకర్స్‌క్లబ్ కార్యదర్శి పి.చెల్వరాజు, కమిటీ సభ్యులున్నారు. వైద్యులను క్లబ్ సభ్యులు సన్మానించారు.

నేటి నుంచి దివ్యాంగుల క్రికెట్ టోర్నీ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏసీఏ ప్రతినిధులు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 28: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) సహకారంతో ఆంధ్ర క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ డిజాబుల్డ్ నిర్వహించనున్న దివ్యాంగుల అంతర్ జిల్లా క్రికెట్ టోర్నీలో సోమవారం ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఏసీఏ కార్యదర్శి గోపీనాధరెడ్డి ఆవిష్కరించారు. పోటీలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వాహక ప్రతినిధి యడ్లపల్లి వై.సూర్యనారాయణ మాట్లాడుతూ, ఏసీఏ వీడీసీఏ స్టేడియం వేదికగా రెండు రోజులపాటు జరిగే ఈ టోర్నీలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన దివ్యాంగ క్రికెటర్లు సౌత్‌జోన్ రాయల్స్, నార్త్ జోన్ షార్క్స్, సెంట్రల్ జోన్ బ్లాస్టర్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. ఆటగాళ్లకు అవసరమైన వసతి, భోజన సదుపాయాలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అందిస్తోందని, దివ్యాంగుల క్రికెటర్ల అభివృద్ధికి ఏసీఏ అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు.

బాల్వాడీ స్కూల్ విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్టులు

విశాఖపట్నం, ఏప్రిల్ 28: బాల్వాడీ స్కూల్ విద్యార్థులకు ఆదివారం నేవల్ పార్కుల్లో మెంటల్ డెవలప్‌మెంట్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. తూర్పు నావికాదళం, ఐఎన్ఎస్ కల్యాణి ఆస్పత్రి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. మూడు నుంచి ఆరేళ్లలోపు వయసున్న విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్టులు చేశారు. ఆరుగురి పిల్లల్లో ఎదుగుదల లోపం ఉన్నట్టు గుర్తించారు. వీరిలో ఎదుగుదల లోపాన్ని సవరించేందుకు తగిన సూచనలు, చికిత్సలు చేశారు.



ప్రచారంలో సినీనటుడు, వంశీకృష్ణ



గీతకార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ అభ్యర్థి శ్రీభర్, వంశీకృష్ణ

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

» సినీ నటుడు పృథ్వీ, దక్షిణ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ

మహారాణిపేట, ఏప్రిల్ 29: బీసీలకు సముచిత స్థానం కల్పించిం 30 వ వార్డులో రెల్లివీధి, కోడిపందాలవీధిల్లో దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ ప్రచారం చేశారు. అతనికి మద్దతుగా సినీనటుడు పృథ్వీ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రజల స మస్యలను తెలుసుకుంటూ మరోవైపు వారికి అభివాదం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. పృథ్వీ యువత, మహిళలతో సెల్ఫీలు తీసుకుంటూ వారిని ఆకట్టుకున్నారు . పాలన మారాలని కూటమి ప్రభుత్వం రావాలని కోరారు. వంశీకృష్ణ శ్రీనివాస్ గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎమ్ భరత్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యల పరిష్కారానిక కృషి: శ్రీభరత్

జ్ఞానాపురం: ఉత్తరాంధ్ర జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్, దక్షిణ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. కాన్వెంట్ కూడలిలోని గౌడ సంక్షేమసంఘం కార్యాలయంలో గౌడ సామాజిక వర్గ సమావేశం అయ్యారు. బీసీలకు సరైన గౌరవం, గుర్తింపు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీనేనని ఉద్ఘాటించారు. బీసీలు ఆర్థికంగా నిలబడేందుకు ఆదరణ వంటి పథకాలను అమలు చేసినట్టు గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను కార్పొరేషన్‌లుగా విభజించి మభ్యపెట్టిందని ,50కి పైగా బీసీకులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. నిధుల కూడా వేరే ఖాతాలకు మళ్లించి బీసీలను మోసం చేసిందని వివరించారు. ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి వంశీకృష్ణ మాట్లాడుతూ మద్యాన్ని నిషేధించే ఓట్లు అడుగుతామన్న జగన్‌ప్రభుత్వం నేడు అదే మద్యం లిక్కర్ ద్వారా వేలకోట్లు ఆక్రమార్జన చేశారని ఆరోపించారు. నకిలీ మద్యంతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. గీత కార్మికులకు నీరా సెంటర్లు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులతో పాటు గీత కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలోనే అభివృద్ధి

»ఉత్తర వైసీపీ అభ్యర్థి కేకే రాజు

సీతమ్మధార, ఏప్రిల్ 28: వైపీసీ పాలనలో అభివృద్ధి సాధ్యమైందని ఉత్తర నియోజకవర్గ ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. గురుద్వారా సౌత్‌ను సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆనంద్ సింగ్ ఆహ్వానం మేరకు రాజు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా గురుగ్రంథ్ సాహెబ్‌కు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వదించారు. సిక్కు సోదరులకు పరిచయం చేసుకున్నారు. వీఎం ఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, కేవీ బాబా, ఎం.సునీల్, అంబటి శైలేష్ పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు

గ్రేటర్ విశాఖ 55వ వార్డు ఆశోక్ నగర్, జామువా నగర్‌కి చెందిన టీడీపీ, జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వైసీపీలో చేరారు. వీరికి కేకే రాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మల్లవరపు అరుణ్, అశోక్, సిద్దు, నవీన్, పలువురు యువకులు ఉన్నారు.

కళింగ వైశ్యుల మద్దతు

అక్కయ్యపాలెం: ఎన్నికల్లో వైసీపీకి మద్దతు తెలుపుతూ కళింగ వైశ్య, బీసీ కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, కళింగ వైశ్యుల రాష్ట్ర అధ్యక్షుడు పట్నాన శ్రీను ఆధ్వర్యంలో కళింగ వైశ్యుల ఆత్మీయ సమావేశం రైల్వే న్యూ కాలనీలోని సుబ్బలక్ష్మి కల్యాణమండపంలో ఆదివారం నిర్వహించారు. మంత్రి బొత్స సత్యనారాయణ, వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు హాజరయ్యారు. కార్పొరేషన్ డైరెక్టర్లు ప్రసాద్, మాధవి, విశాఖ యువజన చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు తాళాను సాయిమోహన్, సెక్రటరీ బోగి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



కళింగ సామాజిక వర్గ సమ్మేళనంలో కేకే రాజు, వైవైసీ సుబ్బారెడ్డి తదితరులు

బీసీలకు ప్రాధాన్యం: వైవీ సుబ్బారెడ్డి

మాధవధార: బీసీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించింది వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. శ్రీకాకుళంలో అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులుగా సీట్లు ఇచ్చి తగిన స్థానమిచ్చారన్నారు. మాధవధార తోట వద్ద కళింగ సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వీఎఆర్‌డీఏ చైర్మన్ సనపల.చంద్రమౌళి, ఎంపీ అభ్యర్థిని బొత్స.ఝాన్సీ, ఎమ్మెల్యే కేకే .రాజు, పేడాడ.రమణికుమారిహాజరయ్యారు. పేడాడ.నర్సింగరావు 51 వవార్డు కార్పొరేటరు రెయ్యి.వెంకటరమణ, కార్పొరేటరు వి.ప్రసాద్ ఉన్నారు.

కంచరపాలెం: జీవీఎంసీ 54వార్డు పరిధి గ్రామాల్లో కేకే రాజు ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ చల్లా రజని ఈశ్వరావు, కె.చిరంజీవి,అమర్ రెడ్డి పాల్గొన్నారు. 48వార్డు పరిధి ఇందిరానగర్-5 లో గల జనసేన నాయకులు వైసీపీలో చేరారు. బొగ్గు శ్రీను, రాజాన గంగరాజు,బొడ్డేటి అనురాధ పాల్గొన్నారు.

అప్పులపై జగన్ శ్వేత పత్రం విడుదల చేయాలి

» జై భారత్ జాతీయ పార్టీ అధ్యక్షులు వీవీ లక్ష్మీనారాయణ

సీతమ్మధార, ఏప్రిల్ 28: రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేయని బీజేపీకి పలుపార్టీలు ఎలా మద్దతు పలుకుతున్నాయని జై భారత్ జాతీయ పార్టీ అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గం అభ్యర్థి వీవీ లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. సీతమ్మధారలో బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో చేసిన రాష్ట్ర అప్పులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆస్తుల వివరాలు, ఏపీ పార్టీల అధికారంలో ఉన్నప్పుడు ఎంత అప్పలపాలు చేశాయో ప్రకటించాలన్నారు. అలాగే, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంపై వైసీపీ, జనసేన, టీడీపీ స్పష్టత ప్రకటించాలన్నారు. ఏపీలో 80 మంది పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పదిమంది ఎంపీలుగా పోటీ చేస్తున్నారని, తెలంగాణలో కూడా తమ పార్టీ తరపున పోటీ చేస్తున్నామని తెలిపారు. సమాజం మేలు కోరి అవగాహన కలిగిన యువతకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పెద్ద సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీలనుంచి తమ పార్టీలోకి యువత చేరుతుందన్నారు. ఉపాధి, నిరుద్యోగ సమస్యలపై ఆ పార్టీలు మాట్లాడటం లేదని యువత ఆవేదన వ్యక్తం చేశారన్నారు. అధికార పార్టీ కూటమి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టి లేదన్నారు. గత ఐదేళ్లలో ఎన్ని లక్షల తెల్ల కార్డులు తగ్గాయో మేనిఫెస్టోలో జగన్ రాశారా అన్ని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అమలుచేయలేదన్నారు. వీటన్నిటిపై జైభారత్ పార్టీ పుస్తక రూపంలో మేనిఫెస్టో విడుదల చేసిందన్నారు. సమావేశంలో జైభారత్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

కేకే లైనులో డీఆర్‌ఎం తనిఖీలు



జైపూర్ స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్‌ఎం

విశాఖపట్నం, ఏప్రిల్ 28: కిరండోల్-కోరాపుట్ లైనులో డీఆర్‌ఎం సౌరబ్‌ప్రసాద్ ఆదివారం తనిఖీలు చేశారు. ముందుగా దంతెవాడ, జగదల్‌పూర్, జైపూర్, కోరాపుట్ స్టేషన్లలో పర్యటించి తనిఖీలు చేశారు. అలాగే, కవార్‌గావ్, కక్లూర్ స్టేషన్ల మధ్య గల వంతెన వద్ద డబుల్ లైను నిర్మాణ పనులను పరిశీలించి సేఫ్టీ ఆడిట్‌ను నిర్వహించారు. అక్కడ నుంచి దిలిమిలి, సిలాక్ జోరీ స్టేషన్లకు చేరుకుని అక్కడి వంతెన భద్రతా నిర్వహణ పరిశీలనలో భాగంగా గ్యాంగ్‌మెన్లతో మాట్లాడి భద్రతా నియమాలు పాటించడంపై పలు విషయాలు సేకరించారు. అలాగే వివిధ స్టేషన్ల వద్ద ఓవర్ హెడ్ ఎక్యూప్‌మెంట్, పాయింట్లు, క్రాసింగ్‌లు, యార్డు లే అవుట్, సిగ్నలింగ్ సిస్టమ్, ట్రాక్ సర్క్యూట్‌లకు సంబంధించి భద్రతా అంశాలను పరిశీలించారు. జగదల్‌పూర్ స్టేషన్‌లో ప్రయాణికులకు సౌకర్యాలకల్పనపై సీనియర్ అధికారులతో చర్చించారు. ఈ పర్యటనలో పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి క్రికెటర్ కమలాకర్‌రావు రాజీనామా

సీతమ్మధార, ఏప్రిల్ 28: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు జాతీయ క్రికెటర్, ఆ పార్టీ సీనియర్ నాయకులు కమలాకర్‌రావు తెలిపారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఈవిషయం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పార్టీ అధిష్ఠానం ఉత్తరం టికెట్ కేటాయిస్తామని మాట ఇచ్చి ఇప్పుడు గాజువాక నుంచి వచ్చిన వ్యక్తికి కేటాయించారన్నారు. సేవలకు గుర్తింపు ఇవ్వకపోవడంతోరాజీనామా చేస్తున్నట్టు చెప్పారు.

వైసీపీ శ్రేణుల మధ్య కొట్లాట

» మహిళకు తీవ్ర గాయాలు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 28 : జీవీఎంసీ 17వ వార్డులోని వైసీపీలో రెండు వర్గాలు ఆదివారం రాత్రి కొట్లాటకు దిగాయి. ఈ సంఘటనలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక కార్పొరేటరు భర్త నాగరాజు వెనుక తిరుగుతున్న కొందరు వ్యక్తులు అదే పార్టీలో చురుగ్గా తిరుగుతున్న సత్యవతి అనే మహిళపై ఈ దాడి చేశారు. నగదు పంపిణీకి సంబంధించిన కూపన్లు ఇస్తుండగా ఘర్షణ రేగిందన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు ఒకే వర్గంలో ఉంటున్నప్పటికీ సత్యవతి తనదైన పద్ధతిలో కార్యక్రమాలు చేస్తుందన్న కారణంతో నాగరాజు అనుచరులుగా చెప్పుకుంటున్న వారే ఈ దాడికి పాల్పడ్డారని తెలుస్తోంది. ఓ విధంగా ఆధిపత్య పోరు అని పార్టీలోని వారు పేర్కొంటున్నారు. ఈ విషయం ఎంవీపీ పోలీసుల వరకూ వెళ్లడంతో సత్యవతిని ఆస్పత్రికి పంపించారు. కాగా రాజీకి ప్రయత్నిస్తున్నామని, ఎలాంటి కేసు నమోదు చేయొద్దంటూ పోలీసులపై ఆ పార్టీ నాయకులు ఒత్తిడి చేస్తున్నట్టు తెలిసింది. బయటకు తెలిస్తే పార్టీకి చెడ్డ పేరు వస్తుందని, మనలో మనమే పరిష్కరించుకుందామంటూ సత్యవతిపై ఒత్తిడి చేస్తున్నారని సమాచారం. విషయం ఎంవీపీ వరకూ వెళ్లడంతో సమస్య పరిష్కారానికి ఆయన వారితో మాట్లాడినట్టు తెలిసింది.



తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న సత్యవతి

భవన నిర్మాణాలకు తాగునీరా!?

... 7వ పేజీ తరువాయి

మూడు లక్షల లీటర్ల నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు అవకాశం ఉంది. ఆ నీటిని జీవీఎంసీకి చెందిన ట్యాంకర్లతోపాటు ప్రైవేటు ట్యాంకర్లతో అవసరమైన వారికి సరఫరా చేస్తుంటారు. శుద్ధి చేసిన నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని జీవీఎంసీ అధికారులు ట్యాంకర్లతో నీటిని తీసుకువెళ్లే వారికి స్పష్టంగా చెప్పాల్సి ఉంటుంది. అయితే టీఎస్ఆర్ రిజర్వాయర్ నుంచి తీసుకువెళుతున్న శుద్ధి చేసిన నీటిని కొంతమంది ఇతర అవసరాలకు వాడుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా కైలాసపురంలో నిర్మాణంలో ఉన్న భారీ షాపింగ్ కాంప్లెక్స్ (ఇనార్బిట్ మాల్) నిర్మాణ పనులకు టీఎస్ఆర్ కాంప్లెక్స్ నుంచి శుద్ధి చేసిన నీటిని ట్యాంకర్లతో తరలిస్తున్నారని జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. కాంప్లెక్స్ నిర్మాణ పనుల్లో గోడలు, శ్లాబులు తడిపేందుకు నిత్యం టీఎస్ఆర్ కాంప్లెక్స్ రిజర్వాయర్ నుంచి రెండు లక్షల లీటర్ల నీటిని తీసుకుపోతున్నారని ఆధారాలతో సహా బయటపెట్టారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆరు ట్యాంకర్లతో రెండు లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీటిని తీసుకుపోతున్నారు. అది నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ అధికారులు అభ్యంతరం చెప్పకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పైగా 30 వేల లీటర్లు నీరు భవన నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికులు తాగేందుకు అంటూ రూ.1200 చలాన్ మాత్రమే తీసి, దానిపైనే రెండు లక్షల లీటర్ల నీటిని తరలించుకుపోతున్నారని నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న సిబ్బందే చెబుతున్నారు. ఒకవేళ భవన నిర్మాణదారులు నిర్మాణ పనులకు జీవీఎంసీ నుంచి నీరు తీసుకోదలిస్తే ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. అందుకు తగిన ఫీజులు కట్టించుకుని, ప్రధాన రిజర్వాయర్ల నుంచి తీసుకొచ్చిన రా వాటర్ (శుద్ధి చేయని నీరు)ని సరఫరా చేస్తుంది. కానీ కైలాసపురంలో నిర్మాణంలో ఉన్న భారీ షాపింగ్‌మాల్‌కు మాత్రం ఎంతో ఖర్చుపెట్టి శుద్ధి చేసిన తాగునీటిని సరఫరా చేస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేసవి ప్రారంభమైన తర్వాత ఒకపక్క తాగునీటి కోసం ప్రజలు విలవిల్లాడుతుంటే, అధికారులు ఆ సమస్యను పట్టించుకోకుండా తాగడానికి పనికొచ్చే నీటిని భవన నిర్మాణ పనులకు కేటాయించడం విడ్డూరంగా ఉంది. ఈ వ్యవహారంలో భారీగా డబ్బులు ముట్టాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

భవన నిర్మాణ పనులకు వాడకూడదు

శేఖర్, నీటి సరఫరా విభాగం ఈఈ


టీఎస్ఆర్ కాంప్లెక్స్ నుంచి తీసుకువెళ్లే నీటిని తాగునీటి అవసరాలకు తప్ప భవన నిర్మాణ పనులకు వాడకూడదు. కైలాసపురంలో నిర్మాణంలో ఉన్న షాపింగ్ మాల్ ప్రతినిధులు తమ సిబ్బంది తాగడానికి అని చెప్పి గత ఆరు నెలలుగా ప్రతి రోజూ 30 వేల లీటర్ల నీటిని తీసుకువెళుతున్నారు. కానీ అనధికారికంగా మరికొన్ని ట్యాంకర్లు వెళుతున్నట్టు తెలిసింది. దీనిపై మేము అక్కడకు వెళ్లి ప్రశ్నిస్తే మాపై తిరగబడడంతో ఉన్నతాధికారులకు విషయాన్ని చేరవేశాం. ఇప్పుడు దీనిపై మరోసారి చర్చ జరుగుతుండడంతో నీటి సరఫరాను నిలిపివేయడంపై ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

జీవీఎంసీ గెస్ట్‌హౌస్‌గా ఐఏఎస్ అధికారి భవనం

... 7వ పేజీ తరువాయి

ఆరోపించారు. టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఏఎస్ అధికారి పోలా భాస్కర్ భార్య అమరావతి పేరుతో నగరంలోని విశాలాక్షి నగర్‌లో ఐదంతస్తుల భవనం ఉందన్నారు. ఆ భవనానికి జీవీఎంసీ రెవెన్యూ అధికారులు రెసిడెన్షియల్ కేటగిరీలో ఇంటి పన్ను విధించి ఆరు నెలలకు రూ.1,350 చెల్లించాల్సి ఉంటుందని నిర్ణయించారన్నారు. అయితే సదరు ఐఏఎస్ అధికారి...జీవీఎంసీకి చెందిన ఒక అధికారిపై ఒత్తిడి తెచ్చి తన భవనాన్ని జీవీఎంసీ గెస్ట్‌హౌస్‌గా తీసుకునేలా చేశారని ఆరోపించారు. సదరు ఐఏఎస్ అడగడమే తరువాయి అన్నట్టు జీవీఎంసీ అధికారి ఆ భవనానికి నెలకు రూ.20 లక్షలు అద్దెగా చెల్లించేస్తున్నారన్నారు. ఆ భవనంలో జీవీఎంసీ అధికారులు ఎవరూ బస చేయకపోయినా అక్కడ జీవీఎంసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పది మందిని కేటాయించి నిత్యం పనులు చేయిస్తున్నారు. దీనివల్ల జీవీఎంసీ నిధులు దుబారా అవడమే కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాన్ని సక్రమం చేసినట్టయిందని మూర్తియాదవ్ ఆరోపించారు. జీవీఎంసీకి వచ్చే ప్రముఖులకు నిజంగా వసతి కల్పించాలంటే కిర్లంపూడి లేఅవుట్‌లో రూ.ఆరు కోట్ల వ్యయంతో నిర్మించిన గెస్ట్‌హౌస్‌ను వాడుకోవచ్చునని, అయినా అధికారులు ప్రతి నెలా అప్పనంగా రూ.20 లక్షలు చెల్లించేందుకు ఆసక్తి చూపడం దురదృష్టకరమన్నారు. జీ-20 పేరుతో నగరంలో చేపట్టిన సుందరీకరణ పనులు, పచ్చదనం పెంపు కోసం ఏపీ గ్రీన్ కార్పొరేషన్‌కు జీవీఎంసీ నిధుల నుంచి రూ.10 కోట్లు చెల్లించారని, దీనివెనుక రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పుతున్న సీనియర్ ఐఏఎస్ అధికారి పాత్ర ఉందన్నారు. నగర ప్రజల తాగునీటి అవసరాలకు కేటాయించాల్సిన నీటిని భవన నిర్మాణ అవసరాలకు అధికారులు తరలిస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు నగర ప్రజలు తాగునీటి కోసం కటకటలాడుతుంటే అధికారులు ఆ విషయాన్ని పట్టించుకోకుండా భవన నిర్మాణానికి శుద్ధిచేసిన నీటిని తరలించడం వెనుక భారీగా డబ్బులు చేతులు మారాయని ఆరోపించారు. ఈ సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్, టీడీపీ అధికారప్రతినిధి పోతనరెడ్డి, జనసేన నేత ప్రసాద్, బీజేపీ నాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకి అడ్డంగా నేలకొరిగిన చెట్టు



సీతమ్మధారలో పడిన చెట్టు

సీతమ్మధార, ఏప్రిల్ 28: సీతమ్మధార బాలయ్య శాస్త్రి లే అవుట్ రోడ్డు పక్కనున్న చెట్టు ఆదివా రం ఆకస్మికంగా నెలకొరిగింది. రహదారికి అడ్డంగా పడిపోవడంతో ఆ రోడ్డుగుండా వెళ్లే పాదచారులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. జీవీఎంసీ సిబ్బంది చెట్టును తొలగించే చర్యలు చేపట్టారు.

ఉత్సాహంగా చెస్ శిక్షణ శిబిరం

మురళీనగర్, ఏప్రిల్ 28: గ్రేటర్ 50వవార్డు వాకర్స్ క్లబ్‌లో బాలలకు వేసవి ఉచిత చెస్ క్రీడా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. మే 4వ తేదీ వరకు చెస్ మాస్టర్ ఉమాపతి బాలలకు ఆటలో మెలకువలు నేర్పించనున్నారు. రోజూ సాయంత్రం 5 నుంచి 6;30 వరకు శిక్షణ కొనసాగిస్తున్నారు. బాలలు ఎవరికివారు చెస్ బోర్డులను సమకూర్చుకుని హాజరవుతున్నారు. చెస్ మాస్టర్ ఉమాపతి మాట్లాడుతు, చెస్ ఖరీదైన ఆటగా మారిన నేపథ్యంలో అన్నివర్గాల చిన్నారులకు వాకర్స్‌క్లబ్ ఏటా ఉచితంగా శిక్షణ అందిస్తోందన్నారు. క్లబ్ అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి, కార్యదర్శి పి.చెల్వరాజుల సహకారంతో తాను ఉచితంగా బోధిస్తున్నట్టు పేర్కొన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రమేశ్

కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్

పెందుర్తి, ఏప్రిల్ 28: త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, జగన్ సర్కారు ఇంటికి పోవడం తథ్యమని బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ అన్నారు. ఆదివారం పెందుర్తి సమీపంలోని సింహపురి కాలనీవాసుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. వైసీపీకి ఓటు వేసి ఎవరూ వృథా చేసుకోరాదన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్‌ల త్రిమూర్తుల ద్వయానికి పట్టం కడితే ఏపీ హ్యాపీగా ఉంటుదన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ఎంపీగా తనకు కమలం గుర్తుపై, పెందుర్తిగా ఎమ్మెల్యేగా జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబుకు గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పంచకర్ల మాట్లాడుతూ జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని వైసీపీ మేనిఫెస్టో చూస్తేనే అర్థమవుతుందన్నారు. ముందుగా కాలనీవాసులు సీఎం రమేశ్‌ను ఘనంగా సత్కరించి, సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ పెందుర్తి ఇన్‌చార్జి గండి బాబ్జీ,నాయకులు పీలా శ్రీనివాసరావు, సేనాపతి వసంత,మాధవ్, సీఎం రమేశ్ సోదరుడు శ్రీనివాసులనాయుడు, అయిత సింహాచలం, ఎస్.శంకరరావు, జి.రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు,

97వ వార్డులో పంచకర్ల విస్తృత ప్రచారం

జనసేన పార్టీ 'పెందుర్తి' అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు 97వ వార్డులోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సుజాతనగర్, గిరిప్రసాద్‌నగర్, వెంకటాద్రినగర్, సీ2 జోన్, సంపత్ రెసిడెన్సీ చినముషిడివాడ, పాత ఊరు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే ప్రజా సంక్షేమం, అభివృద్ధి పనులను వివరించారు. వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. చినముషిడివాడలో కూటమి నేతలు భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సేనాపతి వసంత శంకరరావు, జనసేన వార్డు అధ్యక్షుడు సేనాపతి సోమశేఖర్‌నాయుడు, అయిత సింహాచలం, వంశీకృష్ణ, రెడ్డి నారాయణరావు, కిశోర్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



97వ వార్డులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పంచకర్ల



రోడ్ షోలో మాట్లాడుతున్న గణబాబు

'సూపర్ సిక్స్'తో ప్రజలందరికీ మేలు

టీడీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు

మల్కాపురం, ఏప్రిల్ 28: త్వరలో జరగనున్న ఎన్నికలో విజయం సాధించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. ఆదివారం ఆయన 61వ వార్డు పరిధి రామకృష్ణాపురం నుంచి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు వైసీపీ మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రజలకు చేకూరే మేలును వివరించాలన్నారు. వైసీపీ అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు టీడీపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనుడు సీఎం జగన్ అని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేశానో ప్రజలందరికీ తెలుసునన్నారు. ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, విశాఖ ఎంపీగా శ్రీభరత్‌ను గెలిపిస్తే విశాఖను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా గణబాబుకు అడుగడుగునా మహిళలు పూలమాలలు వేస్తూ, మంగళ హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు కాకి పోలిరెడ్డి, సోమేశ్, జయశంకర్, చిన్నా,నక్కా లక్ష్మణరావు, డేవిడ్, సర్వసిద్ధి శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చర్చిలలో శ్రీభరత్, గణబాబు ప్రార్థనలు

గోపాలపట్నం: గ్రేటర్ 90, 91 వార్డుల పరిధిలోని స్టీఫెన్‌పాల్, యునైటెడ్ క్రైస్ట్ చర్చిలలో టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్,పశ్చిమ అభ్యర్థి పి.గణబాబు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పాస్టర్ల ఆశీసులు తీసుకున్నారు. చర్చి ప్రతినిధులు శ్రీభరత్, గణబాబులకు పుష్పగుచ్ఛం అందజేశారు.



61వా వార్డులో ప్రచారం చేస్తున్న గణబాబు.. పక్కన చర్చిలో శ్రీభరత్, గణబాబు



షీలానగర్‌లోని ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అదారి ఆనంద్‌కుమార్



గోపాలపట్నంలో ఆనంద్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

వైసీపీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి అదారి ఆనంద్‌కుమార్

వివిధ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం

మల్కాపురం, ఏప్రిల్ 28: వైసీపీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి వైసీపీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయవలసిందిగా ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి అదారి ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని వైసీపీ కార్పొరేటర్లు, 14 వార్డుల అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, మండలాధ్యక్షులు, కన్వీనర్లు, గృహసారథులు, బూత్ కన్వీనర్లతో ఆదివారం ఉదయం ఆయన షీలానగర్‌లోని ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోలోని అన్ని హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలను కూడా నెరవేర్చే సత్తా వైసీపీకి ఉందన్నారు. పశ్చిమలో వైసీపీ జెండా ఎగరాలంటే నాయకులు, కార్యకర్తలంతా ప్రజా మద్దతును కూడగట్టాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు రెహమాన్, ఉమా రాణి, తదితరులు పాల్గొన్నారు. కాగా 59వ వార్డుకు చెందిన పలువురు కొత్తనక్కవానిపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆనంద్‌కుమార్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీలో అనేకమంది చేరుతుండడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీయూసీ 'పశ్చిమ' ఇన్‌చార్జి పుర్రె పూర్ణశ్రీ సురేష్‌యాదవ్, వైసీపీ వార్డు అధ్యక్షుడు రేవల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ములగాడ కాలనీ, వాయుపుత్ర కాలనీలలో అదారి ఆనంద్‌కుమార్ సోదరి, ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి ఎన్నికల ప్రచారం చేశారు. వైసీపీ ప్రజా సంక్షేమ పథకాలే ఆనంద్‌కు విజయాన్ని చేకూరిస్తాయన్నారు.

'పశ్చిమ'ను ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతా..

గోపాలపట్నం: పశ్చిమ నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఎన్నికల్లో గెలిపిస్తారనే నమ్మకం తనకు ఉందని వైసీపీ 'పశ్చిమ' అభ్యర్థి అదారి ఆనంద్‌కుమార్ అన్నారు. స్థానిక కుమారి కల్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నానన్నారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం ఆయనను సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బెహరా భాస్కరరావు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా 92వ వార్డు గణేశ్ నగర్‌లో మాజీ కార్పొరేటర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో ఆనంద్‌కుమార్ ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.

రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

ఆర్పీ పేట: రాష్ట్రాభివృద్ధి వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని 'పశ్చిమ' అభ్యర్థి అదారి ఆనంద్‌కుమార్ అన్నారు. 56వ వార్డు పరిధిలోని గవరకంచరపాలెం, గొల్లకంచరపాలెంలలో ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. వైసీపీ వార్డు అధ్యక్షుడు అదారి శ్రీనివాసరావు, సాయిలత, ఎర్నికుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంటును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు



దీక్షా శిబిరంలో పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 28: స్టీల్‌ప్లాంటును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 1,171వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. స్టీల్‌ప్లాంటును మూసివేయడానికి కుట్రపూరిత ఆలోచనల్లో భాగంగా ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తూ వస్తున్నారన్నారు. గత నాలుగేళ్లలో సీఎం జగన్ అసెంబ్లీలో తీర్మానం, రెండు ఉత్తరాలు రాయడం తప్ప ఢిల్లీలోని పార్లమెంటులో ఏరోజూ ఉక్కు ప్రైవేటీకరణపై తమ ఎంపీలతో మాట్లాడిందేమీ లేదని విమర్శించారు. కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఆంధ్రాకు ప్రధాని మోదీ ఏం చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాల్సిన ప్రభుత్వాలే కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుండడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.రామారావు, పరంధామయ్య, యు.రామస్వామి, నమ్మి సింహాద్రి, గోపి, తదితరులు పాల్గొన్నారు.



పల్లా శ్రీనివాసరావును సత్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం

బీసీల వెన్ను విరిచిన జగన్

టీడీపీ 'గాజువాక' అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ధ్వజం

గాజువాక, ఏప్రిల్ 28: రాష్ట్రంలో వెనకబడిన వర్గాల వెన్ను విరిచిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని, వెనకబడిన వర్గాలంటే వెనకే ఉండాలనే కుట్రతో ముందుకు సాగుతున్న ఆయనకు తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గాజువాక నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గ సమావేశం ఆదివారం మెహర్‌నగర్‌లోని కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదరణ పథకం ద్వారా బీసీలకు పనిముట్లు అందజేసి ఆదుకున్నామని, వారి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. వైసీపీ హయాంలో వెనకబడిన వర్గాల వారు అవమానాలకు, దాడులకు గురయ్యారన్నారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి తాము చేయనున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో నాయకులు నాగులకొండ సూర్యచారి, ఆశలేశచారి, జి.శ్రీనివాస్, పి.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో మహిళలు చేరిక

గ్రేటర్ 65వ వార్డు భానోజీతోట ప్రాంతానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో ఇక్కడి పార్టీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలే పార్టీకి బలమని, మహిళా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా టీడీపీ ముందుకు సాగుతుందన్నారు. చెత్తపన్ను విధించడంతో పాటు విద్యుత్, నిత్యావసర సరకుల ధరలను పెంచుకుంటూ పోతూ అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న జగన్‌ను మహిళలంతా ఇంటికి పంపాలని కోరారు. నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, రత్నం, పార్వతి, లక్ష్మి, రాజు, తిరుపతినాయుడు, ఉమ, తదితరలు పాల్గొన్నారు.

చంద్రబాబును సీఎంను చేయడమే లక్ష్యం

కూర్మన్నపాలెం/అక్కిరెడ్డిపాలెం: టీడీపీ అధినేత చంద్రబాబును సీఎం చేయడమే మన లక్ష్యం కావాలని గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 86వ వార్డు పరిధి శాతవాహన నగర్‌లో టీడీపీ వార్డు ఇన్‌చార్జి నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఆర్‌ఆర్ వాకర్స్ పలువురు క్రీడాకారులు, వృద్ధులతో పల్లా మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగాలనే సామాజిక పింఛన్‌ను రూ.నాలుగు వేలు చేసి ఇంటి వద్దే ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఆర్ వాకర్స్ ప్రతినిధులు బొండా ఎల్లాజీ, శ్రీదేవి, భాస్కరరావు, కూటమి నాయకులు వేగుంట శ్రీనివాస్, గణపతి, నాగార్జున, వెన్నా శ్రీరామ్మూర్తి, కాదా శ్రీను, జి.వెంకటరావు,తదితరులు పాల్గొన్నారు. అలాగే భెల్ హెచ్‌పీవీపీ క్రీడా మైదానంలోనూ పల్లా ప్రచారం చేశారు.



శాతవాహన నగర్‌లో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

ఉక్కు నిర్వాసిత ప్రాంతాల్లో పల్లా సతీమణి ప్రచారం

అగనంపూడి: అగనంపూడి ఉక్కు నిర్వాసిత ప్రాంతాల్లో టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు సతీమణి లావణ్య ఎన్నికల ప్రచారం చేశారు. కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.

'గాజువాక' ఓటర్లు 3,33,611 మంది

గాజువాక, ఏప్రిల్ 28: గాజువాక నియోజకవర్గం మొత్తం 3,33,611 మంది ఓటర్లు ఉన్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. పురుష ఓటర్లు 1,67,112 మంది, మహిళలు 1,66,487 మంది, ట్రాన్స్‌జెండర్లు 12 మంది కలిపి మొత్తం 3,33,611 మంది ఓటర్లు ఉన్నారు. గాజువాకలో పురుషులు, మహిళలు దాదాప సమానంగా ఉన్నారు.

కాగా 2019 ఎన్నికల నాటికి నియోజకవర్గంలో 3,10,011 మంది ఓటర్లు ఉండగా ఇప్పుడు 23,600 మంది పెరిగారు.

నేడు పెంటమాంబ అమ్మవారి పండుగ

ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

పెదగంట్యాడ, ఏప్రిల్ 28: నెల్లిముక్కు పంచాయతీ పరిధిలోని 14 గ్రామాల ప్రజల ఇలవేల్పు పెంటమాంబ అమ్మవారి పండుగను సోమవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆలయానికి ఉపాలయాలుగా ఉన్న కుంచుమాంబ, దుర్గాలమ్మ, శక్తి అమ్మవారు, మరిడిమాంబ, పోలమాంబ ఆలయాలు ఉన్నాయి. ఈ ఆలయాల సముదాయంలో పెంటమాంబ పండుగను జరపనున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటాక అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయి. సోమవారం వేకువజాము నాలుగు గంటల నుంచి పెంటమాంబను భక్తులు దర్శించుకుంటారు. సాయంత్రం నాలుగ గంటలకు బండ్ల వేషాలు, పులివేషాలు, సాము గారడీలు, కోయ డ్యాన్స్, తదితర సాంస్కృతిక ప్రదర్శనల నడుమ అమ్మవారి ఊరేగింపును భారీ ఎత్తున చేపడుతున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రాత్రికి పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.



మరిడిమాంబ జాతరలో వేషధారుల ప్రదర్శన



ప్రత్యేక అలంకరణలో పెంటమాంబ అమ్మవారు

వైభవంగా మరిడిమాంబ జాతర

పెందుర్తి: పెందుర్తి ప్రజల ఆరాధ్య దేవత మరిడిమాంబ అమ్మవారి జాతరను ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేకువజామునే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించారు. బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్, పెందుర్తి టీడీపీ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు, వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ శరగడం నరసింహమూర్తి, తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కూడలిలో పెద్దఎత్తున కాల్చిన బాణసంచా అందరినీ ఆకట్టుకుంది. సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

సినిమా గైడ్

- **రత్నం :** జగదాంబ, శరత్, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్లీ వచ్చింది :** శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** మెలోడి, శారద, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), తాతా (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** సంగం, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 25, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 34, బీరకాయలు 44, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 30, క్యాబేజీ 20, క్యారెట్ 38, దొండకాయలు 28, బంగాళదుంపలు 28, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 150, మునక్కాడలు (కిలో) 36, బరబాటి 30, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 32, దోసకాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 84, పొటల్స్ 44, కీరదోస 26, కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 34, చిలగడదుంపలు 36, కంద 60, దేముడుచిక్కుడు 50, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, క్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	400
విజయనగరం	404
శ్రీకాకుళం	404

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	120
ఫారం ధర	--	140
విత్ స్కిన్	--	250
స్కిన్‌లెస్	--	260

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..

కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

వేపగుంట, ఏప్రిల్ 28: గ్రేటర్ 94వ వార్డు పరిధిలోని పైడిమాంబ కాలనీ, ప్రశాంతినగర్ పరిసర ప్రాంతాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు అనకాపల్లి బీజేపీ ఎంపీగా సీఎం రమేశ్‌ను, 'దేశం' పెందుర్తి అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబును గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రజలకు చేకూరే లాభాలను వివరించారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, జనసేన నాయకురాలు పిన్నింటి పార్వతి, ఎర్రా నాగరాజు, దేముడు, సూర్యనారాయణ, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

79వ వార్డులో..

అగనంపూడి: జీవీఎంసీ 79వ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివాడ, షిర్డీసాయినగర్ ప్రాంతాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాగించిన అరాచక పాలన గురించి ఓటర్లకు వివరించారు. అన్ని రంగాల్లో వెనకబడిన రాష్ట్రం బాగుపడాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కరణం జగదీశ్, బుల్లెట్ రాజు, సింగిడి సింహాచలం, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏయూ హైస్కూల్ పూర్వ విద్యార్థుల కలయిక

విశాఖపట్నం, ఏప్రిల్ 28: ఏయూ హైస్కూల్లో 1988లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ముడసర్లోవ పార్కులో కుటుంబాల సమేతంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలనాటి మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. పూర్వ విద్యార్థి ఎంవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గంగాధరరావు, రామకృష్ణ, చంద్రశేఖరరావు, జోగారావు, తదితరులు పాల్గొన్నారు.



కనకదుర్గమ్మను దర్శించుకున్న తేజస్విని

ఎన్.ఎ.డి.జంక్షన్, ఏప్రిల్ 28: జీవీఎంసీ 90వ వార్డు పరిధి కాకానీనగర్‌లో నూతనంగా నిర్మించిన మేరు సహిత కనకదుర్గమ్మ ఆలయాన్ని ఆదివారం తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ సతీమణి, సినీ నటుడు బాలకృష్ణ కుమార్తె తేజస్విని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు జాడ రవికుమార్, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం తేజస్విని అన్న సమారాధనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు సతీమణి శ్రీదేవి, కార్పొరేటర్ బొమ్మిడి రమణ, నరవ పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి నమస్కరిస్తున్న తేజస్విని

ఓటు ప్రాధాన్యంపై ఉపాధ్యాయుడు ప్రచారం

ఎన్.ఎ.డి.జంక్షన్, ఏప్రిల్ 28: సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇంటూరు భూషణం మాస్టారు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న ఆయన 90వ వార్డు పరిధిలోని బుచ్చిరాజుపాలెం, ఏపీఎస్ఈబీ కాలనీ పార్కు, తదితర ప్రాంతాల్లో ఓటు ప్రాధాన్యాన్ని పాదచారులకు,గృహిణులకు, విద్యార్థులకు ప్లకార్డు పట్టుకుని ప్రచారం సాగిస్తూ వివరిస్తున్నారు. ముఖ్యంగా ఓటును ఎవరూ అమ్ముకోరాదని, ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో కూడా భూషణం మాస్టారు ట్రాఫిక్ నిబంధనలు, మొక్కల పెంపకంపై అందరికీ అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాముఖ్యంపై ఆయన ప్లకార్డు పట్టుకుని ప్రచారాం సాగిస్తుండడాన్ని పలువురు అభినందిస్తున్నారు.



ఓటు ప్రాధాన్యాన్ని వివరిస్తున్న భూషణం మాస్టారు



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు



జనసేనలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న విష్ణుకుమార్‌రాజు, తదితరులు

వైసీపీ పాలనకు త్వరలోనే ముగింపు

ఉత్తర బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

మురళీనగర్, ఏప్రిల్ 28 ; వైసీపీ అరాచక పాలనకు మరికొద్దిరోజుల్లో ముగింపు పలకనుందని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు అన్నారు. ఆదివారం ఉదయం 51వవార్డు మాధవధార కరెంటు ఆఫీసు దగ్గ రి కేఎస్సార్ గ్రీన్ వ్యాలీలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొన్నారు. టీడీపీ 50వ వార్డు అధ్యక్షులు సనపల.వరప్రసాద్, 51వవార్డు జనసేన నాయకులతో కలసి గేటెడ్ క మ్యూనిటీ అపార్ట్‌మెంట్ వాసులతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తుని నిర్ణయించే విధంగా మంచి తీర్పు ఇవ్వాలని ఆయన వారికి సూచించారు.

47వవార్డులో ఇంటింటి ప్రచారం

విష్ణుకుమార్ రాజు కుమార్తె దీపిక ఆదివారం 47వవార్డులో ఇంటింటి ప్రచా రం చేశారు. కూటమి పార్టీల నాయకులతో కలసి పలు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరి గి ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. ప్రతి ఓటరుని ఆత్మీకంగా పలకరిస్తు, కరప త్రాలు పంచారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలపై దీపిక ఆరా తీశారు. ఆ మె పర్యటన వార్డులో నూతన ఉత్తేజాన్ని నింపింది.

జనసేన పార్టీలో భారీగా చేరికలు

మాధవధార; 49వవార్డు నుంచి వైసీపీ నాయకులు ఆదివారం పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరారు. జనసేన రాష్ట్ర డాక్టర్స్ సెల్ విభాగం అధ్యక్షులు బొడ్డేపల్లి. రఘు, పార్టీ సీనియరు నాయకులు సంకు.వెంకటేశ్వరరావు అధ్వర్యంలో వైసీపీ నా యకులు, కార్యకర్తలు జనసేన కండువాలు కప్పుకున్నారు. మురళీనగర్ సెక్టార్-8లో ని ప్రైవేట్ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తరం బీజేపీ అభ్యర్థి పి.వి ష్ణుకుమార్‌రాజు ముఖ్యఅతిథిగా హాజరై వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సం దర్భంగా అయన మాట్లాడుతు, రాష్ట్రంలో జగన్ అరాచక పాలనకు ప్రజలు కొద్ది రోజుల్లో ముగింపు పలకనున్నారని అన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కలయిక ఓ చారిత్రక మలుపు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు పి.ఉషాకిరణ్, టీడీపీ నాయకులు దాస్, పవన్, ఎల్లాజీ ఉన్నారు.

కోరాపుట్ బై వీక్లీ రైలు తాత్కాలిక రద్దు

మరికొన్ని రైళ్ల గమ్యం కుదింపు

విశాఖపట్నం, ఏప్రిల్ 28: కోరాపుట్, రాయగడ లైను నాన్ ఇంటర్ లాకింగ్ నిర్మాణ పనులు జరుగుతున్న నేప థ్యంలో విశాఖ-కోరాపుట్ బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ (18512) రైలును ఈనెల 29, మే 3, 6వ తేదీల్లో , తిరుగు ప్రయాణంలోని కోరా పుట్-విశాఖ బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను (18511) ఈనెల 30, మే 4, 7వ తేదీల్లో తాత్కాలిక రద్దు చేసినట్టు సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. కాగా విశాఖ నుంచి కోరాపుట్ వెళ్లే రైలు ఈనెల 28 నుంచి మే ఎనిమిది వరకు విశాఖ నుంచి రాయ గడ వరకు, తిరిగి కోరాపుట్ నుంచి విశాఖ రావాల్సిన రైలు ఈనెల 28 నుంచి మే తొమ్మిది వరకు రాయగడనుంచి విశా ఖకు నడుస్తుందని పేర్కొన్నారు. రాయగడ, కోరా పుట్‌మధ్యరాకపోకలు తాత్కాలికంగా నిలిపివేస్తామన్నారు.

వలంటీర్లతో వైసీపీ తూర్పు అభ్యర్థి సమావేశం

విశాఖపట్నం, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): విశాఖ తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఆదివారం వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. వైసీపీలో కీలకనేతకు చెందిన కార్యాలయంలో పెదవాల్తేరు, చినవాల్తేరుకు చెందిన వలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు వైసీపీ నేతల గ్రూప్‌లో సమాచారం అందించారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన సమావేశం రెండు గంటల వరకు సాగింది. ఎన్నికలకు సంబంధించి సమా వేశంలో చర్చించారని చెబుతున్నారు. అనంతరం వలం టీర్లంతా ఒకేసారి బయటకు రాకుండా నాయకులు జాగ్రత్తలు తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వలంటీర్లతో వైసీపీ అభ్యర్థి సమావేశం ఏర్పాటు చేయడ ంపై కూటమి నాయ కులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.

ధరల మంట

... 7వ పేజీ తరువాయి

చెందిన నాగమణి అనే గృహిణి పేర్కొన్నారు. ఆదాయంలో పెరుగుదల లేకపోయినా ఖర్చు మాత్రం పెరిగిందని, ప్రభుత్వాలు నిత్యావసర సరకుల ధరలను అదుపులో ఉంచకుండా ప్రజలపై భారాన్ని మోపుతున్నాయని రామకృష్ణ అనే మెకానిక్ ఆవేదన వ్యక్తంచేశాడు. చాలీచాలని సంపాదనతో కుటుంబాన్ని పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయాడు. ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెబుతూనే, మరోవైపు ధరలను పెంచి అంతకు రెట్టింపు తమ వద్ద వసూలు చేస్తున్నారని లక్ష్మి అనే గృహిణి వాపోయారు.

స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరిస్తున్నా పట్టదా?

... 7వ పేజీ తరువాయి

జగన్మోహన్‌రెడ్డి అడిగారంటే ఆయనకు ఏపాటి శ్రద్ధ, అవగాహన ఉన్నాయో అవగతమవుతున్నాయన్నారు. ఆస్తులు అమ్ముకుని అప్పులు తీర్చుకోండని సూచించారని...మరి సీఎంగా ఆయన ఉండి దేనికని షర్మిల ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంటును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా?...అని షర్మిల ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంటు ఆంధ్రుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని, నష్టాల ఊబిలోకి నెట్టి అంబానీ, అదానీలకు విక్రయించే ప్రయత్నం జరుగుతోందన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే..ఒక్కో నియోజకవర్గానికి కొత్తగా 50 నుంచి 100 వరకు పరిశ్రమలు వచ్చేవని, కానీ, అటువంటి అవకాశం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా పోయిందని, చేతిలో చిప్ప, నెత్తిన కుచ్చుటోపీ మాత్రమే మిగిలాయన్నారు. బిడ్డలు, ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమని, ఈసారి ఆలోచించి ఓటేయాలని సూచించారు. 'గతంలో ఎవరికి ఓట్లేశారు. వాళ్లు ఏం చేశారు. మళ్లీ వేయాలా..? వద్దా..? అన్న ఆలోచన చేయాలి' అని ప్రజలకు షర్మిల సూచించారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధాన్ని వినియోగించి జీవితాలను మార్చుకోవాలన్నారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి ఎంపీగా గెలిపించిన వ్యక్తి ఐదేళ్లలో ఒక్కసారైనా విశాఖ ప్రజలు, వారి హక్కులు కోసం, విశాఖ మేలు కోసం పోరాడారా..? అని షర్మిల ప్రశ్నించారు. విశాఖ అభివృద్ధికి కృషిచేసే వారినే ఎన్నుకోవాలని సూచించిన షర్మిల.. ఇండియా కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు. సమావేశంలో విశాఖ ఎంపీ అభ్యర్థి పులుసు సత్యనారాయణరెడ్డి (సత్యారెడ్డి), కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్జపర్తి శ్రీనివాసరావు మాట్లాడారు. ఇండియా అభ్యర్థులు లక్కరాజు రామారావు, అడ్డాల వెంకట వర్మరాజు, వాసుపల్లి సంతోష్, విమల, జగ్గునాయుడుతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు తాగునీరా!?

... 7వ పేజీ తరువాయి

మూడు లక్షల లీటర్ల నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు అవకాశం ఉంది. ఆ నీటిని జీవీఎంసీకి చెందిన ట్యాంకర్లతోపాటు ప్రైవేటు ట్యాంకర్లతో అవసర మైన వారికి సరఫరా చేస్తుంటారు. శుద్ధి చేసిన నీటిని కేవలం తాగునీటి అవసరా లకు మాత్రమే వినియోగించాలని జీవీఎంసీ అధికారులు ట్యాంకర్లతో నీటిని తీ సుకువెళ్లే వారికి స్పష్టంగా చెప్పాల్సి ఉంటుంది. అయితే టీఎస్ఆర్ రిజర్వాయర్ నుంచి తీసుకువెళుతున్న శుద్ధి చేసిన నీటిని కొంతమంది ఇతర అవసరాలకు వాడు కుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా కైలాసపురంలో నిర్మాణంలో ఉన్న భారీ షాపింగ్ కాంప్లెక్స్ (ఇనార్బిట్ మాల్) నిర్మాణ పనులకు టీఎస్ఆర్ కాంప్లెక్స్ నుంచి శుద్ధి చేసిన నీటిని ట్యాంకర్లతో తరలిస్తున్నారని జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. కాంప్లెక్స్ నిర్మాణ పనుల్లో గోడలు, శ్లాబులు తడిపేందుకు నిత్యం టీఎస్ఆర్ కాంప్లెక్స్ రిజర్వాయర్ నుంచి రెండు లక్షల లీటర్ల నీటిని తీసుకుపోతున్నారని ఆధారాలతో సహా బయటపెట్టారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆరు ట్యాంకర్లతో రెండు లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీటిని తీసుకుపోతున్నారు. అది నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ అధికారులు అభ్యంతరం చెప్పకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పైగా 30 వేల లీటర్లు నీరు భవన నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికులు తాగేందుకు అంటూ రూ.1200 చలాన్ మాత్రమే తీసి, దానిపైనే రెండు లక్షల లీటర్ల నీటిని తరలించుకుపోతున్నారని నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న సిబ్బందే చెబుతున్నారు. ఒకవేళ భవన నిర్మాణదారులు నిర్మాణ పనులకు జీవీఎంసీ నుంచి నీరు తీసుకోదలిస్తే ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. అందుకు తగిన ఫీజులు కట్టించుకుని, ప్రధాన రిజర్వాయర్ల నుంచి తీసుకొచ్చిన రా వాటర్ (శుద్ధి చే యని నీరు)ని సరఫరా చేస్తుంది. కానీ కైలాసపురంలో నిర్మాణంలో ఉన్న భారీ షాపింగ్‌మాల్‌కు మాత్రం ఎంతో ఖర్చుపెట్టి శుద్ధి చేసిన తాగునీటిని సరఫరా చే స్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేసవి ప్రారంభమైన తర్వాత ఒకపక్క తాగునీటి కోసం ప్రజలు విలవిల్లాడుతుంటే, అధికారులు ఆ సమస్యను పట్టించుకోకుండా తాగడానికి పనికొచ్చే నీటిని భవన నిర్మాణ పనులకు కేటాయిం చడం విడ్డూరంగా ఉంది. ఈ వ్యవహారంలో భారీగా డబ్బులు ముట్టాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

భవన నిర్మాణ పనులకు వాడకూడదు

శేఖర్, నీటి సరఫరా విభాగం ఈఈ

టీఎస్ఆర్ కాంప్లెక్స్ నుంచి తీసుకువెళ్లే నీటిని తాగునీటి అవసరాలకు తప్ప భవన నిర్మాణ పనులకు వాడకూడదు. కైలాసపురంలో నిర్మాణంలో ఉన్న షాపింగ్ మాల్ ప్రతినిధులు తమ సిబ్బంది తాగడానికి అని చెప్పి గత ఆరు నెలలుగా ప్రతి రోజూ 30 వేల లీటర్ల నీటిని తీసుకువెళుతున్నారు. కానీ అనధికారికంగా మరికొన్ని ట్యాంకర్లు వెళుతున్నట్టు తెలిసింది. దీనిపై మేము అక్కడకు వెళ్లి ప్రశ్నిస్తే మాపై తిరగబడడంతో ఉన్నతాధికారులకు విషయాన్ని చేరవేశాం. ఇప్పుడు దీనిపై మరో సారి చర్చ జరుగుతుండడంతో నీటి సరఫరాను నిలిపివేయడంపై ఉన్నతాధికారుల తో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

జీవీఎంసీ గెస్ట్‌హౌస్‌గా ఐఏఎస్ అధికారి భవనం

... 7వ పేజీ తరువాయి

ఆరోపించారు. టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఐఏఎస్ అధికారి పోలా భాస్కర్ భార్య అమరావతి పేరుతో నగరంలోని విశాలాక్షి నగర్‌లో ఐదంతస్థుల భవనం ఉందన్నారు. ఆ భవనా నికి జీవీఎంసీ రెవెన్యూ అధికారులు రెసిడెన్షియల్ కేటగిరీలో ఇంటి పన్ను విధించి ఆరు నెలలకు రూ.1,350 చెల్లించాల్సి ఉంటుందని నిర్ణయించారన్నారు. అయితే సదరు ఐఏఎస్ అధికారి...జీవీఎంసీకి చెందిన ఒక అధికారిపై ఒత్తిడి తెచ్చి తన భవ నాన్ని జీవీఎంసీ గెస్ట్‌హౌస్‌గా తీసుకునేలా చేశారని ఆరోపించారు. సదరు ఐఏఎస్ అడగడమే తరువాయి అన్నట్టు జీవీఎంసీ అధికారి ఆ భవనానికి నెలకు రూ.20 లక్షలు అద్దెగా చెల్లించేస్తున్నారన్నారు. ఆ భవనంలో జీవీఎంసీ అధికారులు ఎవరూ బస చేయకపోయినా అక్కడ జీవీఎంసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పది మందిని కేటాయించి నిత్యం పనులు చేయిస్తున్నారు. దీనివల్ల జీవీఎంసీ నిధులు దుబారా అవడమే కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాన్ని సక్రమం చేసిన ట్టయిందని మూర్తియాదవ్ ఆరోపించారు. జీవీఎంసీకి వచ్చే ప్రముఖులకు నిజంగా వసతి కల్పించాలంటే కిర్లంపూడి లేఅవుట్‌లో రూ.ఆరు కోట్ల వ్యయంతో నిర్మించిన గెస్ట్‌హౌస్‌ను వాడుకోవచ్చునని, అయినా అధికారులు ప్రతి నెలా అప్పనంగా రూ.20 లక్షలు చెల్లించేందుకు ఆసక్తి చూపడం దురదృష్టకరమన్నారు. జీ-20 పేరుతో న గరంలో చేపట్టిన సుందరీకరణ పనులు, పచ్చదనం పెంపు కోసం ఏపీ గ్రీన్ కార్పొరే షన్‌కు జీవీఎంసీ నిధుల నుంచి రూ.10 కోట్లు చెల్లించారని, దీనివెనుక రాష్ట్రస్థా యిలో చక్రం తిప్పుతున్న సీనియర్ ఐఏఎస్ అధికారి పాత్ర ఉందన్నారు. నగర ప్రజల తాగునీటి అవసరాలకు కేటాయించాల్సిన నీటిని భవన నిర్మాణ అవసరాలకు అధికారులు తరలిస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు నగర ప్రజలు తాగునీటి కోసం కటకటలాడుతుంటే అధికారులు ఆ విషయాన్ని పట్టించుకోకుండా భవన నిర్మాణా నికి శుద్ధిచేసిన నీటిని తరలించడం వెనుక భారీగా డబ్బులు చేతులు మారాయని ఆరోపించారు. ఈ సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్, టీడీపీ అధి కారప్రతినిధి పోతనరెడ్డి, జనసేన నేత ప్రసాద్, బీజేపీ నాయకుడు రాజు తదిత రులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న సంత్ నిరంకారి సభ్యులు

మహారాణిపేట, ఏప్రిల్ 28: సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మహారాణిపేటలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో బాబా గురుభచన్ సింగ్ పావన స్మృతితో మానవ ఏకత్వ దినం పురస్కరించుకుని ఏర్పాటుచేసిన శిబిరంలో వందలాది మంది పాల్గొని రక్తదానం చేశారు. సంత్ నిరంకారి సంస్థ 1986 నుంచి ఏటా ఈ రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబి రంలో ప్రేమ్ మార్సురి తో పాటు సేవాదళ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జూట్ బ్యాగుల తయారీపై శిక్షణ

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 28: ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు, విభిన్న ప్రతిభావంతుల కు జూట్ బాగులు తయారీ శిక్షణ కార్యక్రమాన్ని సోమ వారం స్థానిక 43వ వార్డు జగన్నాధపురంలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు వ్యవస్థాపకురాలు సుచిత్ర తెలిపారు. రోజుకు మూడు గంటల చొప్పున రెండు వారాలు శిక్షణ ఉంటుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి సేవ ద ఎర్త్ అనే కాన్సెప్ట్‌తో ఈ శిక్షణ అందిస్తున్నట్టు పేర్కొ న్నారు. శిక్షణానంతరం యూనిట్ ఏర్పాటుకు అవసరమైన అంశాలను వివరిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 93479 73327, 0891 2597777 ఫోన్లను సంప్రదించాలని కోరారు.


వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



శిభిరంలో వైద్యుల బృందం, సహాయకులు

మురళీనగర్, ఏప్రిల్ 28 ; మురళీనగర్ వాకర్స్‌క్ల బ్ నిర్వహణలో ఆదివారం ఉచిత వైద్య సేవల శిబిరం ని ర్వహించారు. ఏబీ మెడికల్ సర్వీసెస్ వైద్యులు, సహాయ కులు హాజరైన వారికి వైద్య పరీక్షలు చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన 154 మందికి ఈసీజీ, 2డీ ఎకో గుం డె పరీక్షలు చేసుకున్నట్లు వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు పల్లా.చం ద్రమౌళి తెలిపారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ ఎ.పృధ్వీరాజ్ పరీక్షలు చేసి, అనంతరం పలు సూచనలు చేశారు. నిత్యం వ్యాయామం, సరిపడా నిద్రపోవడం, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. శిబిరంలో చర్మ సంబంధిత సమస్యలపై వైద్యులు సిరి ప రీక్షలు చేశారు. శిబిరంలో డాక్టర్లు రవి, దిలీప్, వాకర్స్‌క్లబ్ కార్యదర్శి పి.చెల్వరాజు, కమిటీ సభ్యులున్నారు. వైద్యులను క్లబ్ సభ్యులు సన్మానించారు.

నేటి నుంచి దివ్యాంగుల క్రికెట్ టోర్నీ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏసీఏ ప్రతినిధులు

విశాఖపట్నం (స్పోర్ట్స్), ఏప్రిల్ 28: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) సహకారంతో ఆంధ్ర క్రికెట్ ఫెడరే షన్ ఆఫ్ డిజాబుల్డ్ నిర్వహించనున్న దివ్యాంగుల అంతర్ జిల్లా క్రికెట్ టోర్నీలో సోమవారం ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఏసీఏ కార్యదర్శి గోపీనాథరెడ్డి ఆవిష్కరించారు. పోటీలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వా హక ప్రతినిధి యడ్లపల్లి వై.సూర్యనారాయణ మాట్లాడు తూ, ఏసీఏ వీడీసీఏ స్టేడియం వేదికగా రెండు రోజులపా టు జరిగే ఈ టోర్నీలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన దివ్యాంగ క్రికెటర్లు సౌత్‌జోన్ రాయల్స్ నార్త్ జోన్ షార్క్స్, సెంట్రల్ జోన్ బ్లాస్టర్స్ జట్లకు ప్రాతినిధ్యం వహిం చనున్నారని తెలిపారు. ఆటగాళ్లకు అవసరమైన వసతి, భోజన సదుపాయాలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అందిస్తోందని, దివ్యాంగుల క్రికెటర్ల అభివృద్ధికి ఏసీఏ అం దిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు.

బాల్వాడీ స్కూల్ విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్టులు

విశాఖపట్నం, ఏప్రిల్ 28: బాల్వాడీ స్కూల్ విద్యా ర్థులకు ఆదివారం నేవల్ పార్కులో మెంటల్ డెవలప్‌మెం ట్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. తూర్పు నావికాదళం, ఐఎన్ఎస్ కల్యాణి ఆస్పత్రి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. మూడు నుంచి ఆరేళ్లలోపు వయసున్న విద్యార్థు లకు స్క్రీనింగ్ టెస్టులు చేశారు. ఆరుగురి పిల్లల్లో ఎదుగుద ల లోపం ఉన్నట్టు గుర్తించారు. వీరిలో ఎదుగుదల లోపా న్ని నవరించేందుకు తగిన సూచనలు, చికిత్సలు చేశారు.



ప్రచారంలో సినీనటుడు, వంశీకృష్ణ



గీతకార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ అభ్యర్థి శ్రీభర్, వంశీకృష్ణ

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

» సినీ నటుడు పృథ్వీ, దక్షిణ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ

మహారాణిపేట, ఏప్రిల్ 29: బీసీలకు సముచిత స్థానం కల్పించిం

30 వ వార్డులో రెల్లివీధి, కోడిపందాలవీధిల్లో దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ ప్రచారం చేశారు. అతనికి మద్దతుగా సినీనటుడు పృథ్వీ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రజల స మస్యలను తెలుసుకుంటూ మరోవైపు వారికి అభివాదం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. పృథ్వీ యువత, మహిళలతో సెల్ఫీలు తీసుకుంటూ వారిని ఆకట్టుకున్నారు . పాలన మారాలని కూటమి ప్రభుత్వం రావాలని కోరారు. వంశీకృష్ణ శ్రీనివాస్ గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎమ్ భరత్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి: శ్రీభరత్

జ్ఞానాపురం: ఉత్తరాంధ్ర జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న గీత కార్మికుల సమ స్యల పరిష్కారానికి కృషిచేస్తామని కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్, దక్షిణ నియో జకవర్గ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. కాన్వెంట్ కూడలిలోని గౌడ సంక్షేమసంఘం కార్యాలయంలో గౌడ సామాజిక వర్గ సమావేశం అయ్యారు. బీసీ లకు సరైన గౌరవం, గుర్తింపు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీనేనని ఉద్ఘాటించారు. బీసీలు ఆర్థికంగా నిలబడేందుకు ఆదరణ వంటి పథకాలను అమలు చేసినట్టు గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను కార్పొరేషన్‌లుగా విభజించి మభ్యపెట్టింద ని ,50కి పైగా బీసీకులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయలే దని విమర్శించారు. నిధుల కూడా వేరే ఖాతాలకు మళ్లించి బీసీలను మోసం చేసిం దని వివరించారు. ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి వంశీకృష్ణ మాట్లాడుతూ మద్యాన్ని నిషేధించే ఓట్లు అడుగుతామన్న జగన్‌ప్రభుత్వం నేడు అదే మద్యం లిక్కర్ ద్వారా వేలకోట్లు ఆక్రమార్జన చేశారని ఆరోపించారు. నకిలీ మద్యంతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. గీత కార్మికులకు నీరా సెంటర్లు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులతో పాటు గీత కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలోనే అభివృద్ధి

»ఉత్తర వైసీపీ అభ్యర్థి కేకే రాజు

సీతమ్మధార, ఏప్రిల్ 28: వైసీపీ పాలనలో అభివృద్ధి సాధ్యమైందని ఉత్తర నియోజకవర్గ ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. గురుద్వారా సౌత్‌ను సిక్కు. వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ సింగ్ ఆహ్వానం మేరకు రాజు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా గురుగ్రంధ్ సాహెబ్‌కు ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించి ఆశీర్వదించారు. సిక్కు సోదరులకు పరిచయం చేసుకున్నారు. వీఎం ఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, కేవీ బాబా, ఎం.సునిల్, అంబటి శైలేష్ పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు

గ్రేటర్ విశాఖ 55వ వార్డు అశోక్ నగర్, జాషువా నగర్‌కి చెందిన టీడీపీ, జన సేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వైసీపీలో చేరారు. వీరికి కేకే రాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మల్లవ రపు అరుణ్, అశోక్, సిద్దు, నవీన్, పలువురు యువకులు ఉన్నారు.

కళింగ వైశ్యుల మద్దతు

అక్కయ్యపాలెం: ఎన్నికల్లో వైసీపీకి మద్దతు తెలుపుతూ కళింగ వైశ్య, బీసీ కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, కళింగ వైశ్యుల రాష్ట్ర అధ్యక్షుడు పట్నాన శ్రీను ఆధ్వర్యంలో కళింగ వైశ్యుల ఆత్మీయ సమావేశం రైల్వే న్యూ కాలనీలోని సుబ్బ లక్ష్మి కల్యాణమండపంలో ఆదివారం నిర్వహించారు. మంత్రి బొత్స సత్యనారాయణ, వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు హాజరయ్యారు. కార్పొరేషన్ డైరెక్టర్లు ప్రసాద్, మాధవి, విశాఖ యువజన చైతన్య సేవా సంఘం అ ధ్యక్షుడు తాళాను సాయిమోహన్, సెక్రటరీ బోగి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



కళింగ సామాజిక వర్గ సమ్మేళనంలో కేకే రాజు, వైవైసీ సుబ్బారెడ్డి తదితరులు

బీసీలకు ప్రాధాన్యం: వైవీ సుబ్బారెడ్డి

మాధవధార: బీసీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించింది వై.ఎస్.జగన్‌మో హన్‌రెడ్డి మాత్రమే అని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. శ్రీకాకుళంలో అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులుగా సీట్లు ఇచ్చి తగిన స్థానమిచ్చారన్నారు. మాధవధార తోట వద్ద కళింగ సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మా ట్లాడారు. వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల.చంద్రమౌళి, ఎంపీ అభ్యర్థిని బొత్స.ఝాన్సీ, ఎమ్మెల్యే కేకే .రాజు, పేడాడ.రమణికుమారిహాజరయ్యారు. పేడాడ.నర్సింగరావు 51 వవార్డు కార్పొరేటరు రెయ్యి.వెంకటరమణ, కార్పొరేటరు వి.ప్రసాద్ ఉన్నారు.

కంచరపాలెం: జీవీఎంసీ 54వార్డు పరిధి గ్రామాల్లో కేకే రాజు ప్రచారం నిర్వ హించారు. కార్పొరేటర్ చల్లా రజని ఈశ్వర్రావు, కె.చిరంజీవి,అమర్ రెడ్డి పాల్గొన్నా రు. 48వార్డు పరిధి ఇందిరానగర్-5 లో గల జనసేన నాయకులు వైసీపీలో చేరా రు. బొగ్గు శ్రీను, రాజాన గంగరాజు,బొడ్డేటి అనురాధ పాల్గొన్నారు.

అప్పులపై జగన్ శ్వేత పత్రం విడుదల చేయాలి

» జై భారత్ జాతీయ పార్టీ అధ్యక్షులు వీవీ లక్ష్మీనారాయణ

సీతమ్మధార, ఏప్రిల్ 28: రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేయని బీజేపీకి పలుపార్టీలు ఎలా మద్దతు పలుకుతున్నాయని జై భారత్ జాతీయ పార్టీ అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గం అభ్యర్థి వీవీ లక్ష్మీ నారాయణ ప్రశ్నించారు. సీతమ్మధారలో బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో చేసిన రాష్ట్ర అప్పులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆస్తుల వివరాలు, ఏఏ పార్టీల అధికారంలో ఉన్నప్పుడు ఎంత అప్పుల పాలు చేశాయో ప్రకటించాలన్నారు. అలాగే, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీక రణ విషయంపై వైసీపీ, జనసేన, టీడీపీ స్పష్టత ప్రకటించాలన్నారు. ఏపీలో 80 మంది పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పదిమంది ఎంపీలుగా పోటీ చేస్తున్నారని, తెలంగాణలో కూడా తమ పార్టీ తరపున పోటీ చేస్తు న్నామని తెలిపారు. సమాజం మేలు కోరి అవగాహన కలిగిన యువతకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పెద్ద సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీలనుంచి తమ పార్టీలోకి యువత చేరుతుందన్నారు. ఉపాధి, నిరుద్యోగ సమస్యలపై ఆ పార్టీలు మాట్లాడటం లేదని యువత అవేదన వ్యక్తం చేశారన్నారు. అధికార పార్టీ కూటమి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టి లేదన్నారు. గత ఐదేళ్లలో ఎన్ని లక్షల తెల్ల కార్డులు తగ్గాయో మేనిఫెస్టోలో జగన్ రా శారా అన్ని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అమలుచేయలేదన్నారు. వీటన్నిటిపై జైభారత్ పార్టీ పుస్తక రూపంలో మేనిఫెస్టో విడుదల చేసింద న్నారు. సమావేశంలో జైభారత్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

కేకే లైనులో డీఆర్ఎం తనిఖీలు



జైపూర్ స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్ఎం

విశాఖపట్నం, ఏప్రిల్ 28: కిరండోల్-కోరాపుట్ లైనులో డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్ ఆదివారం తనిఖీలు చేశారు. ముందుగా దంతె వాడ, జగదల్‌పూర్, జైపూర్, కోరా పుట్ స్టేషన్లలో పర్యటించి తనిఖీలు చేశారు. అలాగే, కవార్‌గావ్, కక్లూర్ స్టేషన్ల మధ్య గల వంతెన వద్ద డ బుల్ లైను నిర్మాణ పనులను పరిశీలిం చి సేఫ్టీ ఆడిట్‌ను నిర్వహించారు. అక్క డ నుంచి దిలిమిలి, సిలాక్ జోరీ స్టేష న్లకు చేరుకుని అక్కడి వంతెన భద్రతా నిర్వహణ పరిశీలనలో భాగంగా గ్యాంగ్‌మెన్లతో మాట్లాడి భద్రతా నియమాలు పాటించడంపై పలు విషయాలు సేకరించారు. అలాగే వివిధ స్టేషన్ల వద్ద ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్, పాయింట్లు, క్రాసింగ్‌లు, యార్డు లే అవుట్, సిగ్నిలిం గ్ సిస్టమ్, ట్రాక్ సర్క్యూట్‌లకు సంబంధించి భద్రతా అంశాలను పరిశీలించారు. జగదల్‌పూ ర్ స్టేషన్‌లో ప్రయాణికులకు సౌకర్యాలకల్పనపై సీనియర్ అధికారులతో చర్చించారు. ఈ పర్య టనలో పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి క్రికెటర్ కమలాకర్‌రావు రాజీనామా

సీతమ్మధార, ఏప్రిల్ 28: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు జాతీయ క్రికెటర్, ఆ పార్టీ సీనియర్ నాయకులు కమలాకర్‌రావు తెలిపారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావే శంలో ఈవిషయం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పార్టీ అధి ష్టానం ఉత్తరం టికెట్ కేటాయిస్తామని మాట ఇచ్చి ఇప్పుడు గాజువాక నుంచి వచ్చిన వ్యక్తికి కేటాయించారన్నారు. సేవలకు గుర్తింపు ఇవ్వకపోవడంతోరాజీనామా చేస్తున్నట్టు చెప్పారు.

వైసీపీ శ్రేణుల మధ్య కొట్లాట

» మహిళకు తీవ్ర గాయాలు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 28 : జీవీఎంసీ 17వ వార్డులోని వైసీపీలో రెండు వర్గాలు ఆదివారం రాత్రి కొట్లాటకు దిగాయి. ఈ సంఘటనలో ఓ మహిళకు తీ వ్ర గాయాలయ్యాయి. స్థానిక కార్పొరేటరు భర్త నాగ రాజు వెనుక తిరుగుతున్న కొందరు వ్యక్తులు అదే పా ర్టీలో చురుగ్గా తిరుగుతున్న సత్యవతి అనే మహిళపై ఈ దాడి చేశారు. నగదు పంపిణీకి సంబంధించిన కూపన్లు ఇస్తుండగా ఘర్షణ రేగిందన్న వాదన వినిపి స్తోంది. మరోవైపు ఒకే వర్గంలో ఉంటున్నప్పటికీ సత్య వతి తనదైన పద్ధతిలో కార్యక్రమాలు చేస్తుందన్న కా రణంతో నాగరాజు అనుచరులుగా చెప్పుకుంటున్న వారే ఈ దాడికి పాల్పడ్డారని తెలుస్తోంది. ఓ విధంగా ఆధిపత్య పోరు అని పార్టీలోని వారు పేర్కొంటున్నా రు. ఈ విషయం ఎంవీపీ పోలీసుల వరకూ వెళ్లడం తో సత్యవతిని ఆస్పత్రికి పంపించారు. కాగా రాజీకి ప్రయత్నిస్తున్నామని, ఎలాంటి కేసు నమోదు చేయొ ద్దంటూ పోలీసులపై ఆ పార్టీ నాయకులు ఒత్తిడి చే స్తున్నట్టు తెలిసింది. బయటకు తెలిస్తే పార్టీకి చెడ్డ పేరు వస్తుందని, మనలో మనమే పరిష్కరించుకుం దామంటూ సత్య వతిపై ఒత్తిడి చే స్తున్నారని సమా చారం. విషయం ఎంవీపీ వరకూ వెళ్లడంతో సమ స్య పరిష్కారానికి ఆయన వారితో మాట్లాడినట్టు తెలి సింది.



తీవ్ర గాయాలతో చికిత్స పొం దుతున్న సత్యవతి

రోడ్డుకి అడ్డంగా నేలకొరిగిన చెట్టు



సీతమ్మధారలో పడిన చెట్టు

సీతమ్మధార, ఏప్రిల్ 28: సీతమ్మధార బాలయ్య శాస్త్రి లే అవుట్ రోడ్డు పక్క నున్న చెట్టు ఆదివా రం ఆక స్మికంగా నెలకొరిగింది. రహ దారికి అడ్డంగా పడిపోవ డంతో ఆ రోడ్డుగుండా వెళ్లే పాదచారులు, వాహనదారు లు రాకపోకలకు ఇబ్బం దులు పడ్డారు. జీవీఎంసీ సిబ్బంది చెట్టును తొలగించే చర్యలు చేపట్టారు.

ఉత్సాహంగా చెస్ శిక్షణ శిబిరం

మురళీనగర్, ఏప్రిల్ 28: గ్రేటర్ 50వవార్డు వాకర్స్ క్లబ్‌లో బాలలకు వేసవి ఉచిత చెస్ క్రీడా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. మే 4వ తేదీ వరకు చెస్ మాస్టర్ ఉ మాపతి బాలలకు ఆటలో మెలకువలు నేర్పించనున్నారు. రోజూ సాయంత్రం 5 నుంచి 6;30 వరకు శిక్షణ కొనసాగిస్తున్నారు. బాలలు ఎవరికివారు చెస్ బోర్డు లను సమకూర్చుకుని హాజరవుతున్నారు. చెస్ మాస్టర్ ఉమాపతి మాట్లాడుతు, చె స్ ఖరీదైన ఆటగా మారిన నేపథ్యంలో అన్నివర్గాల చిన్నారులకు వాకర్స్‌క్లబ్ ఏటా ఉచితంగా శిక్షణ అందిస్తోందన్నారు. క్లబ్ అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి, కార్యదర్శి పి.చెల్వరాజుల సహకారంతో తాను ఉచితంగా బోధిస్తున్నట్టు పేర్కొన్నారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ప్రశాంతంగా గురుకులం ప్రవేశపరీక్ష

సింహాచలం, ఏప్రిల్ 28 : సింహాచలం గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతిలో ప్రవేశానికి ఆదివారం పరీక్ష నిర్వహించారు. ఈ కేంద్రంలో 726 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 552 మంది హాజరైనట్టు పాఠశాల ప్రధానాచార్యులు దాసరి సత్యారావు తెలిపారు. పరీక్ష నిర్వహణను గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆకేపాటి కృష్ణమోహన్ పర్యవేక్షించారు.

200 మందికి వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

పెదవాల్తేరు, ఏప్రిల్ 28 : కరకచెట్టు పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా మద్ది వారి కుటుంబ సభ్యులు ఆదివారం ఫ్రెండ్స్ యూనియన్ క్లబ్ కల్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఓమ్ని ఆస్పత్రి, వి డెంటల్ ఆస్పత్రి, డాక్టర్ అగర్వాల్ నేత్ర ఆస్పత్రి సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహించారు. పెదవాల్తేరు గ్రామ అధ్యక్షుడు చిల్ల రామారావురెడ్డి, దల్లి అప్పలరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు 200 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నీలరెడ్డి, బాపిరెడ్డి, సీహెచ్ రామిరెడ్డి, మద్దివారి కుటుంబ సంఘం గౌరవాధ్యక్షుడు మద్ది అప్పలరెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, లక్ష్మణరెడ్డి, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

నేటి నుంచి ఓటరు స్లిప్పులు పంపిణీ

భీమునిపట్నం, ఏప్రిల్ 28 : భీమిలి నియోజకవర్గంలో సోమవారం నుంచి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్టు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కమిషనర్ సూచనల మేరకు నియోజకవర్గంలో వున్న 348 పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోల ద్వారా ఈ స్లిప్పులు పంపిణీ చేస్తామన్నారు.స్లిప్పు పొందిన ప్రతి ఓటరు నుంచి ఎకనాలెడ్జిమెంట్ తీసుకుంటామని చెప్పారు. దీనికి ఓటర్లంతా సహకరించాలని కోరారు.

జూపార్కుకు సందర్శకుల తాకిడి

ఆరిలోవ, ఏప్రిల్ 28 : నగరంలోని జూపార్కుకు ఆదివారం సందర్శకుల తాకిడి పెరిగింది.సుమారు 3165 మంది పర్యాటకులు జూపార్కును సందర్శించగా వారి నుంచి రూ. 2.61 లక్షల మేర ఆదాయం సమకూరినట్టు జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా తెలిపారు.

అలరించిన కోలాటం

మధురవాడ, ఏప్రిల్ 28 : మధురవాడ శిల్పారామంలో వారాంతపు వినోద కార్యక్రమాల్లో భాగంగా నగరానికి చెందిన శ్రీలక్ష్మీనరసింహ బృందం ఆదివారం కోలాటం ప్రదర్శించింది. పలు గీతాలకు కళాకారులు సంతోషి, మంగ, దివ్య, అరుణ, భారతి, లక్ష్మీ, తదితరులు కోలాటం ఆడారు. ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఆద్యంతం అలరించింది.

మహిళలకు చీరలు పంపిణీ

సింహాచలం, ఏప్రిల్ 28 : జీవీఎంసీ 98వ వార్డు విజినిగిరిపాలెం ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త విజినిగిరి బాలభానుమూర్తి నిరాశ్రయులకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా 80 మంది నిరుపేద మహిళలకు చీరలు అందజేసినట్టు చెప్పారు. పేదలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

సినిమా గైడ్

- **రత్నం :** జగదాంబ, శరత్, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** మెలోడి, శారద, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), తాతా (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** సంగం, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 25, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 34, బీరకాయలు 44, ఆనపకాయలు 14, కాలీఫ్లవర్ 30, క్యాబేజ్ 20, క్యారెట్ 38, దొండకాయలు 28, బంగాళా దుంపలు 28, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 36, అల్లం (పాతది) 150, బరబటి 30, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 32, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 84, పొటల్స్ 44, కీరదోస 26, కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 34, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 50, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	400
విజయనగరం	404
శ్రీకాకుళం	404

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	120
ఫారం ధర	--	140
విత్ స్కిన్	--	250
స్కిన్‌లెస్	--	260

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



గంటా సమక్షంలో టీడీపీలో చేరిన 5వ వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలు



గంటాకు ఘన స్వాగతం



ఎండాడలోని స్కైలైన్ అపార్ట్‌మెంటువాసులతో తేజస్విని

వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు ఇబ్బందులు

- భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు
- ఆనందపురంలో విస్తృతంగా ప్రచారం

ఆనందపురం, ఏప్రిల్ 28 : వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారని భీమిలి అసెంబ్లీ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాకముందు పాదయాత్రలో అనేక హామీలతో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించారని, అధికారంలోకి వచ్చాక నరకం చూపించారని విమర్శించారు. ఆదివారం ఆయన కుసులవాడ, గిడిజాల, దబ్బంద గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన జగన్ నియంతలా వ్యవహరిస్తూ విధ్వంసకర పాలనకు నాంది పలికారన్నారు. రాష్ట్రానికి కంపెనీలు తీసుకురాకుండా, ఆదాయం సృష్టించకుండా రూ. 13 లక్షల కోట్ల అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. అభివృద్ధిని కాంక్షిస్తూ కుసులవాడ గ్రామం మొత్తం వైసీపీ నుంచి టీడీపీలో చేరిన విషయాన్ని చంద్రబాబునాయుడు తెలుసుకుని ప్రశంసించారన్నారు. ఎన్నికల్లో తనకు మంచి మెజారిటీ ఇస్తే గ్రామాన్ని దత్తత తీసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అనంతరం తర్లువాడ గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు మజ్జి రమేష్ నాయుడు, ఐదు గురు వార్డు సభ్యులు, ఇద్దరు ఉప సర్పంచులు, ఇద్దరు సచివాలయ కన్వీనర్లు, విద్యా కమిటీ ఛైర్మన్లు, మాజీ వార్డు సభ్యులు, తదితరులు గంటా సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి గంటా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, సుభాస్ చంద్రబోస్, సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి, శివాజీ, వీఆర్‌కే రాజు, మాజీ సర్పంచ్ కోరాడ రాము, మచ్చ రాము నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పీఎంపాలెంలో తేజస్విని ప్రచారం

కొమ్మాది : విశాఖ ఎంపీ కూటమి శ్రీభరత్ సతీమణి తేజస్విని, భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సతీమణి శారద ఆదివారం సాయంత్రం ఆరో వార్డు పీఎం పాలెం ఆర్‌హెచ్ కాలనీలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ విశాఖ అభివృద్ధి చెందాలంటే ఎంపీగా శ్రీభరత్‌ను, ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దాసరి శ్రీనివాసరావు, గరె గురునాథ్, ఆరో వార్డు ఇన్‌చార్జి జీవన్, బీజేపీ నాయకుడు ప్రమోద చక్రవర్తి, జనసేననాయకుడు సంతోష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గంటా సమక్షంలో టీడీపీలో పలువురి చేరిక

కొమ్మాది/ఆనందపురం : టీడీపీ ఆశయాలతో పాటు చంద్రబాబునాయుడు విజన్ నచ్చి చాలామంది పార్టీలో చేరుతున్నారని గంటా శ్రీనివాసరావు అన్నారు. 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన సచివాలయ గృహ సారథులతో పాటు శారదానగర్, పరదేశిపాలెం, సాయిరాం కాలనీ, రాజీవ్‌గృహకల్ప ప్రాంతాలకు కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి కొమ్మాదిలో గంటా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే 2వ వార్డుకు చెందిన మాజీ సైనికులు కూడా టీడీపీలో చేరారు. వారికి భీమిలి లోని పార్టీ కార్యాలయంలో గంటా శ్రీనివాసరావు కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు.



మధురవాడ వైఎస్సార్ కాలనీలో యాంకర్ శ్యామలతో కలిసి ప్రచారం చేస్తున్న ముత్తంశెట్టి



పార్టీలో చేరిన వారితో ముత్తంశెట్టిశ్రీనివాసరావు

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగన్ పాలన : ముత్తంశెట్టి

కొమ్మాది, ఏప్రిల్ 28 : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పాలన చేశారని భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం ఆయన 5వ వార్డు వైసీపీ అధ్యక్షుడు పోతిన హనుమంతు ఆధ్వర్యంలో యాంకర్ శ్యామలతో కలిసి వైఎస్సార్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ కూడా వైఎస్ రాజశేఖరెడ్డిలా పేదల పక్షపాతిగా లక్షలాది మందికి ఇళ్ల పట్టాలు అందించారన్నారు. విశాఖ నగరాన్ని విశ్వ నగరంగా తయారు చేయడానికి వైసీపీ కట్టుబడి ఉందని, విశాఖను అభిమానించే ప్రతిఒక్కరూ వైసీపీకి ఓటు వేయాలని కోరారు. తమ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లోనూ లబ్ధి పొందిన వారు ఉన్నారని తెలిపారు. యాంకర్ శ్యామల మాట్లాడుతూ జగన్ మాట మీద నిలబడే వ్యక్తి అన్నారు. ఆయన్ను గెలిపిస్తే రాష్ట్ర భవిష్యత్ మొత్తం మారిపోతుందన్నారు.ఆంధ్రాను ప్రగతి పథంలో చూడాలంటే వైసీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పోతిన హనుమంతు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

మధురవాడ : వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం ఉదయం ఆయన మధురవాడ శిల్పారామంలో వాకర్స్‌తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో పార్కులను అభివృద్ధి చేశామన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందని చెప్పారు. వచ్చేనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి ఝాన్సీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

వైసీపీలో పలువురి చేరిక

ఆనందపురం : మండలంలోని బూత్ ఏజెంట్లతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆనందపురంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుసులవాడ, కణమాం, ముచ్చెర్ల, శిర్లపాలెం, ముకుందపురం పంచాయతీలకు చెందిన టీడీపీ, జనసేన నాయకులు వైసీపీలో చేరారు. వారికి ముత్తంశెట్టి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో జగన్ ప్రకటించిన మేనిఫెస్టోలోని ప్రతి అంశం అమలు చేశారని, ప్రస్తుతం ప్రకటించిన మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని అమలు చేసి తీరుతామని చెప్పారు.

మీ ఓటే.. మీ పిల్లల భవిష్యత్తు : వెలగపూడి

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 28 : మీరు వేసే ఓటే మీ పిల్లల భవిష్యత్తును నిర్దేశిస్తుందని తూర్పు కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఆదివారం ఆయన ఎంవీపీ కాలనీలోని తొమ్మిదో సెక్టారు గోవా గార్డెన్స్‌లో ఓటు హక్కు వినియోగంపై జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటుహక్కు వినియోగించుకోవాలని, మన భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు కూడా మీరు వేసే ఓటుపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఓటును డబ్బు కోసం కాకుండా మంచి కోసం వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొలగాని పోలారావు, రామారావు, మసేను, సత్తిబాబు, పాల్గొన్నారు.



ఎండాడ మిరాకిల్ సెంటర్ సభ్యులతో శ్రీభరత్, వెలగపూడి రామకృష్ణబాబు



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న వెలగపూడి రామకృష్ణబాబు

ఎండాడలో శ్రీభరత్, వెలగపూడి ప్రచారం

ఎండాడ : ఎండాడలోని మిరాకల్ సెంటర్ (చర్చ్) ఆవరణలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, ఓటర్లు తమను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మిరాకల్ సెంటర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు : చంద్రబాబు పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వెలగపూడి సతీమణి సుజన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె చినవాల్తేరు కోటక్ స్కూల్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంచి, వెలగపూడిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి కుటుంబ సభ్యులు పద్మజ, సీతా మాధురి, శ్రీలక్ష్మి, సబిత, సరోజ, రాధిక, సుమా, పీతల అఖిల్, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 28 : భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు మద్దతుగా తాటితూరు, మజ్జివలస, తాళ్లవలస గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ఎస్సీ సెల్ అధ్యక్షుడు పతివాడ రాంబాబు, ఇతర నాయకులు ప్రచారం నిర్వహించారు. కాలనీల్లో ఇంటింటికి వెళ్లి తమ అభ్యర్థులను గెలిపించవలసిన ఆవశ్యకతను వివరించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీలకు అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరిలోవ : జీవీఎంసీ 11వ వార్డు టీడీపీ అధ్యక్షుడు ముగడ రాజారావు ఆధ్వర్యంలో నాయకులు గాంధీనగర్, తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఎమ్మెల్యేగా వెలగపూడి రామకృష్ణబాబును, ఎంపీగా శ్రీభరత్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు, కార్యక్రమంలో నాయకులు సింహాద్రి శేఖర్, రావాడ జయ, సరిపిల్లి రాము, బోయి శ్రీను, ఆదినారాయణ, రాజు, సుబ్బలక్ష్మి, రేఖా జ్యోతి, మజ్జి లక్ష్మి, చందక లలిత, బేగం పాల్గొన్నారు.

ఏయూ హైస్కూల్ పూర్వ విద్యార్థుల కలయిక



ముడసర్లోవ పార్కులో కలిసిన పూర్వ విద్యార్థులు

ఆరిలోవ, ఏప్రిల్ 28 : ఏయూ హైస్కూల్లో 1988లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ముడసర్లోవ పార్కులో కుటుంబాల సమేతంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలనాటి మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆటపాటలతో సందడి గడిపారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. పూర్వ విద్యార్థి ఎంవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంవీ గంగాధరరావు, ఏవీఆర్ రామకృష్ణ, చంద్రశేఖరరావు, జోగారావు, నరసింహారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమం వైసీపీ బాధ్యత : ఎంవీవీ

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 28 : మైనార్టీల సంక్షేమానికి వైసీపీ కట్టుబడి ఉందని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గం అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆయన 18వ వార్డులోని ఎంవీపీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ముందుగా రెండో సెక్టరులోని ఇమ్మానియల్ లూథరన్ చర్చిలో క్రిస్టియన్ మత పెద్దలు ఎంవీవీ విజయం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ తూర్పులో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోని శివరామకృష్ణ, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం 17, 18 వార్డుల్లోని ఆదర్శనగర్, ఎంవీపీ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు ఎంవీవీ సమక్షంలో వైసీపీలో చేరారు. వారికి ఎంవీవీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వెలగపూడి నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారని, అందుకే వారు టీడీపీని వీడి వైసీపీలో చేరారని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, అనీల్, రాము, గిరి, ధనరాజు, పవన్ పాల్గొన్నారు.



సిద్ధం సభలో మాట్లాడుతున్న ఎంవీవీ



వైసీపీలో చేరిన వారితో ఎంవీవీ సత్యనారాయణ

పెదజాలారిపేటలో మేము సిద్ధం

పెదవాల్తేరు : జగన్ సుపరిపాలన వల్లే వైసీపీకి ప్రజాదరణ పెరిగిందని వైసీపీ తూర్పు అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఆదివారం రాత్రి 19వ వార్డు పెదజాలారిపేటలో జరిగిన సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. మూకుమ్మడిగా వస్తున్న ప్రత్యర్థుల కుయుక్తులను తిప్పికొట్టాలన్నారు. వెలగపూడి రామకృష్ణబాబు తనపై తప్పుడు ఫిర్యాదులు ఇవ్వడం దారుణమన్నారు.ఆరు నెలల్లో పెదజాలారిపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది మోడల్ కాలనీగా తయారు చేశామన్నారు. మీ ప్రాంతంలో మీ ఇంట్లో అభివృద్ధి జరిగితేనే వైసీపీకి ఓటు వేయాలని కోరారు.

నడకతో సంపూర్ణ ఆరోగ్యం

సింహాచలం, ఏప్రిల్ 28 : ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని ఇంటర్నేషనల్ వాకర్స్ అడిషినల్ సెక్రటరీ జనరల్ ఆర్. సత్య నాదమ్ అన్నారు. 98వ వార్డు ప్రాంతానికి చెందిన వాకర్స్ క్లబ్ 101 గవర్నర్ టి. రంగారావు అధ్యక్షతన ఆదివారం సింహాచలంలో డిస్ట్రిక్ట్ 101 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ అనుసరించాల్సిన నియమాలు, విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ వాకర్స్ క్లబ్‌లకు చెందిన 200 మంది వాకర్స్ పాల్గొనగా, 101 డిస్ట్రిక్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు గొర్లె నాగార్జున వందన సమర్పణ చేశారు.

స్టీల్‌ప్లాంటును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 28 : స్టీల్ ప్లాంటును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 1,171వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. స్టీల్‌ప్లాంటును మూసివేయడానికి కుట్రపూరిత ఆలోచనల్లో భాగంగా ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తూ వస్తున్నారన్నారు. నాలుగేళ్లలో సీఎం జగన్ అసెంబ్లీలో తీర్మానం, రెండు ఉత్తరాలు రాయడం తప్ప ఢిల్లీలోని పార్లమెంటులో ఏరోజూ ఉక్కు ప్రైవేటీకరణపై తమ ఎంపీలతో మాట్లాడిందేమీ లేదని విమర్శించారు.

అనధికార మార్కెట్‌తో ట్రాఫిక్ ఇక్కట్లు

మధురవాడ, ఏప్రిల్ 28 : జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని మధురవాడ నుంచి నగరంపాలెం వెళ్లే రోడ్డులో పలువురు అనధికారికంగా దుకాణాలు ఏర్పాటు చేయడంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ రోడ్డులో చేపలు విక్రయించే దుకాణాలతో పాటు తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు విక్రయిస్తున్నారు. కొనుగోలుదారులు తమ వాహనాలను రహదారిపై నిలిపివేస్తుండడంతో నగరంపాలెం, మల్లయ్యపాలెం, అయోధ్యనగర్, పోర్టు కాలనీ తదితర ప్రాంతాలకు వెళ్లే వారికి దారి ఉండడం లేదు.అలాగే గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఆదివారం, పండుగ రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటోంది. అధికారులు స్పందించి రహదారిపై దుకాణాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపై ఆవులు, గేదెలతో అవస్థలు



రోడ్డుపై కట్టిన పశువులు

ఆరిలోవ, ఏప్రిల్ 28 : జీవీఎంసీ 11వ వార్డు పాత ఆరిలోవకు వెళ్లే రోడ్డుపై కొందరు పశువుల పెంపకందారులు ఆవులు, గేదెలను కడుతుండడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిసార్లు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే ఆవులు, గేదెలు మల మూత్ర విసర్జన వల్ల దుర్వాసన రావడంతో పాటు పరిసరాలు పాడై దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. మేయర్ హరి వెంకట కుమారి సొంత వార్డులోని ఈ దుస్థితిపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

పెందుర్తి నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు

మొత్తం ఓటర్లు	3,07,545
పురుషులు	1,52,592
మహిళలు	1,54,948
ఇతరులు	5

దిగ్గజ నేతల పురిటిగెడ్డగా గుర్తింపు

- ఇక్కడి గెలిస్తే... అధికారమే... బలమైన సెంటిమెంట్
- అభ్యర్థులెవరైనా ఒకసారే చాన్స్...
- ఈ ఎన్నికల్లో ఆ ఆనవాయితీకి బ్రేక్
- రెండు జిల్లాల పరిధిలో నియోజకవర్గం
- టీడీపీ, కాంగ్రెస్‌కు నాలుగు సార్లు విజయం
- ఒక్కోసారి గెలిచిన సీపీఐ, పీఆర్పీ, వైసీపీ

పొలిటికల్ నర్సరీ.... పెందుర్తి!



పొలిటకల్ నర్సరీగా పేర్గాంచి, రాజకీయ దిగ్గజాలను అందించిన పురిటిగడ్డగా పెందుర్తి నియోజకవర్గం చరిత్ర కెక్కింది. పంచాయతీ సర్పంచ్‌లను, గ్రామ కరణాలను చట్టసభలకు పంపించిన అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. 1978లో ఏర్పడిన రెండో అతిపెద్ద నియోజకవర్గంగా ఘనత సాధించింది. గ్రామీణ, పట్టణ సమ్మేళనంతో ఉన్న ఇక్కడి ఓటర్ల తీర్పు ప్రతి ఎన్నికలో విలక్షణమే. అంతేకాదు ఈ నియోజకవర్గంలో ఏపార్టీ అభ్యర్థి విజయం సాధిస్తే రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి వస్తుందన్న బలమైన సెంటిమెంట్ ఉంది. అంతేకాదు అభ్యర్థులెవరైనా ఇక్కడి నుంచి ఒకసారే గెలుపొందుతారని, రెండోసారి కష్టమనే నానుడి ఉంది. అయితే ఈ ఎన్నికల్లో మాత్రం ఆ నానుడికి బ్రేక్ పడనుంది.

దిగ్గజనేతలతో పాటు అనామకులనుకున్న వారిని ఈ నియోజకవర్గం అందలమెక్కించిన చరిత్ర సొంతం చేసుకుంది. 2004 ఎన్నికల వరకు విశాలమైన నియోజవర్గంగా నిలిచిన పెందుర్తి ఆ తరువాత జరిగిన నియోజవర్గాల పునర్వ్యవస్థీకరణలో రూపురేఖలు కోల్పోయింది. పార్లమెంటు నియోజవర్గాల వారీగా కొత్త జిల్లాల ఆవిర్భావంతో విశాఖ జిల్లాకే పరమితమైన నియోజకవర్గం అనకాపల్లి జిల్లాలో విలీనమయింది. అయితే పెందుర్తి రెవెన్యూ మండలాన్ని మాత్రం విశాఖ జిల్లాలోనే కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ నియోజవర్గం రెండు జిల్లాల పరిధిలోకి వచ్చింది.


ద్రోణంరాజు సత్యనారాయణ


గుడివాడ గురునాథరావు


పెతకంశెట్టి అప్పలనరసింహం


మానం ఆంజనేయులు


బండారు సత్య నారాయణమూర్తి


గణబాబు


తిప్పల గురుమూర్తిరెడ్డి


పంచకర్ల రమేశ్‌బాబు


అదీప్‌రాజు

నియోజకవర్గ చరిత్ర...

నియోజకవర్గాల పునర్విభజనకు ముందు గాజువాక గోపాలపట్నం, మధురవాడ, అడివివరం, పోతినమల్లయ్యపాలెం వరకు విస్తరించి, ఉమ్మడి రాష్ట్రంలో రెండో అతిపెద్ద నియోజకవర్గంగా పేర్గాంచింది. పునర్విభజనలో కొత్తగా పశ్చిమ, గాజువాక, నియోజకవర్గాలు ఏర్పడగా కొన్ని ప్రాంతాలు వాటిలో విలీనమయ్యాయి. మరిన్ని ప్రాంతాలు భీమునిపట్నంలో చేరాయి. అప్పటివరకు పరవాడ నియోజకవర్గంలో ఉన్న పరవాడ, సబ్బవరం మండలాలతో పాటు, పెందుర్తి, పెదగంట్యాడ మండలాలను కలుపుతూ పెందుర్తి నియోజకవర్గం ఏర్పడింది. పెందుర్తి మండలంలో 24 పంచాయతీలుండగా పెందుర్తి, చినముషిడివాడ, పురుషోత్తపురం, వేపగుంట, చీమలాపల్లి, లక్ష్మీపురం, పొర్లుపాలెం, నరవ, గవరజగ్గయ్యపాలెం మేజర్ పంచాయతీలు 2006లో గ్రేటర్ విశాఖలో విలీనమై 57, 69, 70, 71, వార్డులుగా రూపాంతరం చెందాయి. దీంతో పాటు 72వ వార్డులో కొన్నిప్రాంతాలు ఇందులోకి వచ్చాయి. ఇక పెందుర్తి మండలంలోని 15 పంచాయతీలు, సబ్బవరం మండలంలో 24 పంచాయతీలు, పరవాడ మండలంలో 16 పంచాయతీలు, పెదగంట్యాడ పరిధిలో కొన్ని గ్రామాలు నియోజకవర్గంలోకి వచ్చి చేరాయి. అనంతరం 2021లో జరిగిన గ్రేటర్ వార్డుల పునర్విభజనలో ఈ వార్డులు 92 నుంచి 96 వరకు వార్డులుగా మారాయి.

రెండు జిల్లాలకు ప్రాతినిథ్యం

జిల్లాల పునర్విభజన తరువాత పెందుర్తి నియోజకవర్గం రెండు జిల్లాలకు ప్రాతినిథ్యం వహిస్తోంది. పెందుర్తి మండలాన్ని విశాఖ జిల్లాలోనూ, పరవాడ, సబ్బవరం మండలాలను అనకాపల్లి జిల్లాలోనూ కలుపుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పెందుర్తి ఎమ్మెల్యే రెండు జిల్లాల్లో పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది.

గెలిస్తే అధికారమే...

పెందుర్తిలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే రాష్ట్రంలో ఆపార్టీ అధికారంలోకి వస్తుందనేది సెంటిమెంట్. అయితే ఈ సెంటిమెంట్‌కు 2009లో బ్రేక్ పడింది. ఆ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పంచకర్ల రమేశ్‌బాబు గెలిచినప్పటికీ రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి రాలేదు. ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలతో పీఆర్పీ కాంగ్రెస్‌లో విలీనంకావడంతో సెంటిమెంట్ కొనసాగిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

కొత్త రాష్ట్రంలోనూ...

రాష్ట్ర విభజన జరిగిన తరువాతా అదే సెంటిమెంట్ కొనసాగింది. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పెందుర్తి నుంచి టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి గెలుపొందారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటయింది. 2019లో వైసీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ విజయం సాధించగా వైసీపీ అధికారంలోకి వచ్చింది.

ఒకసారే ఛాన్స్‌కు ఈసారి బ్రేక్

పెందుర్తి నుంచి ఏ పార్టీ అభ్యర్థి అయినా ఒకసారి మాత్రమే ఎమ్మెల్యే అవుతారనేది ఇప్పటివరకు కొనసాగుతున్న ఆనవాయితీ. అయితే నాలుగున్నర దశాబ్దాల ఈ రికార్డుకు ప్రస్తుత ఎన్నికల్లో బ్రేక్ పడనున్నది. 1978 నుంచి 2019 వరకు ఇక్కడ పోటీచేసినవారు ఒక్కసారి మాత్రమే ప్రస్తుత వైసీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు గతంలో పెందుర్తి నుంచి గెలుపొందినవారు కావడంతో ఇద్దరిలో ఎవరు విజయం సాధించినా ఈ ఆనవాయితీకి బ్రేక్ పడినట్టే.

పెందుర్తి ఓటర్లే కీలకం...

పెందుర్తి మండలంలో సుమారు రెండు లక్షల జనాభా ఉంది. తుది ఓటరు జాబితాలో 282 పోలింగ్ కేంద్రాలకు గాను 3,07,545 ఓటర్లు ఉండగా, పురుషులు 1,52,592, మహిళలు 1,54,948, ట్రాన్స్‌జెండర్స్ ఐదుగురున్నారు. కాగా పెందుర్తి మండలంలోనే 1,71,915 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల్లో వీరే కీలకం కానున్నారు. వీరంలో పురుషులు 85,670, మహిళలు 86,243 టాన్స్‌జెండర్స్ ఇద్దరున్నారు. కాగా సబ్బవరం మండలంలో 59,548 ఓటర్లకు పురుషులు 29,147మంది, మహిళలు 30,400 మంది, ఒక టాన్స్‌జెండర్ ఉన్నారు. ఇక పరవాడ మండలంలో 64,459 మంది ఓటర్లకు గాను పురుషులు 31,893 మంది, మహిళలు 32,564 మంది, ఇద్దరు టాన్స్‌జెండర్స్ ఉన్నారు, పెదగంట్యాడ మండలంలో 11,623 ఓటర్లు ఉండగా పురుషులు 5,882 మంది, మహిళలు 5741 మంది ఉన్నారు, ఈ మూడు మండలాల మొత్తం ఓటర్లు 1,35,630 కాగా, పెందుర్తి మండలంలోనే అత్యధికంగా 1,71,915 మంది ఉన్నారు.

● పెందుర్తి

గొలుగొండ... ఒకప్పటి లోక్‌సభ నియోజకవర్గం

- నేడు మండల కేంద్రానికే పరిమితం



ఒకప్పటి లోక్‌సభ నియోజకవర్గం కేంద్రం 'గొలుగొండ' ప్రస్తుతం మండల కేంద్రానికే పరిమితమైంది. 1957లో అనకాపల్లి ప్రాంతమంతా గొలుగొండ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉండేది. 1952లో జరిగిన ఎన్నికల్లో ద్విసభ్య విధానాన్ని అమలు చేయడంతో ఒకరు జనరల్ అభ్యర్థి, మరొకరు రిజర్వు అభ్యర్థిని గొలుగొండ నియోజకవర్గ ప్రజలు ఎన్నుకోవలసి వచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున మిస్సుల సూర్యనారాయణమూర్తి (జనరల్), అల్లూరి అనుచరుడు కేవీ పడాల్ (మల్లుదొర) (ఎస్టీ రిజర్వేషన్‌పై) గెలుపొందారు. 1957లో నియోజకవర్గాల పునర్విభజనలో ప్రస్తుతం ఉన్న అనకాపల్లి ప్రాంతం గొలుగొండ లోక్‌సభ నియోజకవర్గంలో చేరింది. అనంతరం 1962లో పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనలో గొలుగొండ స్థానాన్ని రద్దు చేసి, భద్రాచలం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో చేర్చారు. 2003 అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో గొలుగొండ మండలాన్ని అనకాపల్లి లోక్‌సభ స్థానంలో చేర్చారు. అలాగే గతంలో గొలుగొండ చింతపల్లి కేంద్రంగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉండేది. 2003లో నర్సీపట్నం సెగ్మెంట్‌లోకి మార్చారు.

నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో విలీనం అయిన అనంతరం 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బోళెం ముత్యాలపాప, తెలుగుదేశం నుంచి చింతకాయల అయ్యన్నపాత్రుడు పోటీకి దిగారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశానికి ఇక్కడి ఓటర్లు మెజారిటీ ఇచ్చారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి చింతకాయల అయ్యన్నపాత్రుడు, వైసీపీ తరపున పెట్ల ఉమాశంకర్‌గణేష్ పోటీ చేశారు. ఈ మండలంలో వైసీపీ కంటే తెలుగుదేశానికి వెయ్యి మెజారిటీ వచ్చింది. 2019లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు 14,243 ఓట్లు, వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కు 18,290 ఓట్లు పడ్డాయి. మండలంలో వైసీపీకి 4,047 మెజారిటీ లభించింది.

● గొలుగొండ

గుర్తుకొస్తున్నారు!

- పాత పరిచయాలు జ్ఞప్తికి తెచుకుంటున్న అభ్యర్థులు
- స్నేహితులు, క్లాస్‌మేట్స్‌తో సంభాషణలు
- ఇప్పటికే పలు వాట్సాప్ గ్రూప్‌ల ఏర్పాటు
- గెట్‌టుగెదర్ పేరిట పార్టీలకు సన్నాహాలు
- ఫోన్ చేసి కుశల ప్రశ్నలు... గెలిపించాలని వేడుకోలు

విశాఖపట్నం, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల వేళ పోటీలో ఉన్న అభ్యర్థులు ఓట్ల కొల్లగొట్టేందు కు గల అన్ని అవకాశాలను అందిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. నగరంలో తమ పాత స్నేహితులు, పాఠశాల/ కాలేజీలో క్లాస్‌మేట్స్‌తోపాటు సీనియర్లు, జూనియర్లను గుర్తించి, వారితో కలిసిపోయేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. కొంతమంది వారి ఫోన్ నంబర్లను సేకరించి వాట్సాప్ గ్రూప్‌లను క్రియేట్ చేశారు. అంతేకాదు వారికి స్వయం గా ఫోన్ చేసి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు తమకు ఓటేసి గెలిపించాలని కోరుతున్నారు. దీంతో పాటు ఎక్కడికక్కడ రహస్యంగా గెట్‌టుగెదర్‌లు ఏర్పాటుచేసి వారందరినీ ప్రత్యక్షంగా కలిసి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందులో వైసీపీకి చెందిన అభ్యర్థులు, వారి బంధువులు ఎక్కువగా ఉన్నట్టు సమాచారం. అలాగే ప్రాంతాలు, కులాలవారీగా వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేయడంతో పాటు గుట్టుగా సమావేశాలు నిర్వహించి, ఓట్లు రాబట్టేందుకు ఎత్తులు వేస్తున్నారు.

1978 నుంచి 2019 వరకు పెందుర్తిలో విజేతలు

సంవత్సరం	విజేత	పార్టీ	మెజార్టీ
1978	గుడివాడ అప్పన్న	కాంగ్రెస్	10,047
1980	(ఉపఎన్నిక) ద్రోణంరాజు సత్యనారాయణ	కాంగ్రెస్	
1983	పెతకంశెట్టి అప్పలనరసింహం	టీడీపీ	41,283
1985	ఆళ్ల రామచంద్రరావు	టీడీపీ	9,107
1989	గుడివాడ గురునాథరావు	కాంగ్రెస్	13,093
1994	మానం ఆంజనేయులు	సీపీఐ	30,987
1999	పెతకంశెట్టి గణబాబు	టీడీపీ	23,589
2004	తిప్పల గురుమూర్తిరెడ్డి	కాంగ్రెస్	18,150
2009	పంచకర్ల రమేశ్‌బాబు	ప్రజారాజ్యం	3,272
2014	బండారు సత్యనారాయణమూర్తి	టీడీపీ	18,648
2019	అన్నంరెడ్డి అదీప్‌రాజ్	వైసీపీ	28,860

ప్రచారంలో ఆటవిడుపు



ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న విశాఖ ఎంపీ అభ్యరి ఎం.శ్రీభరత్, అతని సతీమణి తేజస్విని ఆదివారం ఇలా ఆటవిడుపుగా కనిపించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని సెంట్రల్ పార్కులో ఆదివారం షటిల్ బ్యాడ్మింటన్ ఆడారు. పార్కులో సందర్శకులను, వాకర్స్‌ను కలిసి, ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి

ఓటరు మాట



అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేయాలి



పేదవారి ఆకలితీర్చేందుకు అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేసి భోజనం అందించాలి. సంక్షేమ పథకాలు అర్హులకే అందేలా చర్యలు తీసుకోవాలి. ఇలాంటి ఆలోచనలు ఉన్నవారిని ప్రజలు ఎన్నుకోవాలి. పేదల కడుపుకొట్టే వారితో సమాజానికి ప్రమాదమని గ్రహించాలి.

- రామదాసు గోవిందరావు, అనకాపల్లి

సమర్థులను ఎన్నుకుందాం



సమర్థులైన నేతలతోనే మేలు జరుగుతుంది. ప్రజా సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించి, పరిష్కారానికి కృషి చేసే నాయకులు అవసరం. ఇలాంటి అభ్యర్థులను గెలిపించుకోవాలి. ప్రలోభాలకు, తాయిలాలకు లొంగిపోతే మరో ఐదేళ్ళ అంధకారమే.

- మంగా మాధవరావు, పెదబయలు

జవాబుదారీతనం అవసరం



ప్రజా ప్రతినిధుల్లో జవాబుదారీ తనం ఉండాలి. సమస్యల పరిష్కారాన్ని బాధ్యత తీసుకోవాలి. ఉచితంగా ఆదునిక వైద్యం అందుబాటులోకి తేవాలి. పర్యావరణ పరిరక్షణకు నడుంకట్టాలి. దీనికి విజన్ ఉన్న నాయకులు అవసరం. ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల్లో ఇలాంటి లక్షణాలు ఉన్నవారిని ఎన్నుకోవాలి.

- అరుణ మైనేని, పర్యావరణ వేత్త, మధురవాడ

యువతకు ఉపాధి చూపాలి



యువతకు ఉపాధి కల్పించే ప్రభుత్వాలు కావాలి. పారిశ్రామిక వేత్తలకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఉచితంగా విద్య, వైద్యం అందాలి. ఇవన్నీ పటిష్టంగా అమలు చేసే ప్రభుత్వం రావాలి. సమర్థులైన నేతలను ఎన్నుకుంటేనే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుంది.

- జి.కన్యాకుమారి, విశ్రాంత ఉపాధ్యాయురాలు, ఎంవీపీకాలనీ

మీరూ పంపించండి

ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుం టున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫోటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243

మీకు తెలుసా!

టెండర్ ఓటు...



ఎన్నికల సమయంలో ఎక్కువగా వినిపించే పదం టెండర్ ఓటు దీనినే ఛాలెంజ్ ఓటు అని కూడా అంటారు. వీటి గురించి తెలుసుకుందాం. దొంగ ఓటు లేక ఇతర కారణాలతో ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఎదురైతే తిరిగి దానిని పొందేందుకు భారత ఎన్నికల సంఘం 1061లో తీసుకొచ్చిన సెక్షన్ 49(పి) అవకాశం హక్కును కల్పిస్తోంది. దీని ద్వారా ఓటు పొందాలనుకునే వారు ముందుగా ప్రిసైడింగ్/ ఎన్నికల అధికారిని కలవాలి. ఓటు కోల్పోయిన వ్యక్తి తానేనని నిరూపించుకోవాలి. దీని కోసం ఓటరు కార్డు, ఇతర గుర్తింపు పత్రాలను సమర్పించాలి. ఎన్‌ఆర్‌ఐలు అయితే పాస్‌పోర్టు చూపించాలి. ప్రిసైడింగ్/ఎన్నికల అధికారి ఇచ్చే ఫామ్ 17(బీ) పూర్తిచేసి టెండర్ బ్యాలెట్ పొందాలి. ప్రత్యేక కవరులో ఈ ఓటును భద్రపరిచి కౌంటింగ్ కేంద్రానికి పంపిస్తారు. సెక్షన్ 49(పీ) ద్వారా పొందే ఓటు హక్కును టెండర్/ఛాలెంజ్ ఓటు అంటారు.

ఈవీఎం అంటే...



ఈవీఎం అంటే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్. ఓట్లను నమోదు (రికార్డు) చేయడానికి మానవ సహాయంతో ఉపయోగించే ఎలక్ట్రానిక్ పరికరం. బ్యాలెట్ పత్రాలకు ప్రత్యామ్నాయంగా దేశంలో మొదటిసారి 1982లో కేరళ రాష్ట్రంలోని పర్వూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో వీటిని ప్రవేశపెట్టారు.

నర్సీపట్నంలో వారసత్వ రాజకీయాలు

ఏడు దశాబ్దాలుగా ఆ నాలుగు కుటుంబాలదే ఆధిపత్యం

- లచ్చాపాత్రుడు వారసుడిగా అయ్యన్నపాత్రుడు
- కిల్లాడ రామ్మూర్తినాయుడు వారసుడిగా వేచలపు శ్రీరామ్మూర్తి
- బోళెం గోపాత్రుడు వారసురాలిగా ముత్యాలపాప
- రాజాసాగి సూర్యనారాయణ రాజు తరువాత సాగికృష్ణమూర్తిరాజు...

ఏడు దశాబ్దాలుగా నర్సీపట్నం నియోజకవర్గంలో వారసత్వ రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. రాజాసాగి సూర్యనారాయణరాజు రాజకీయ వారసత్వాన్ని కృష్ణమూర్తిరాజు, రుత్తల లచ్చాపాత్రుడు వారసత్వాన్ని ఆయన మనుమడు అయ్యన్నపాత్రుడు, బోళెం గోపాత్రుడు వారసత్వాన్ని ఆయన మనవరాలు ముత్యాలపాప, కిల్లాడ రామ్మూర్తినాయుడు వారసత్వాన్ని ఆయన మనమడు వేచలపు శ్రీరామమూర్తి అందిపుచ్చుకొని శాసనసభలోకి అడుగుపెట్టారు. అయితే 2019 ఎన్నికల్లో తొలిసారి వారసత్వ రాజకీయాలకు తెరదించుతూ పెట్ల ఉమాశంకర్‌గణేశ్ నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.


రుత్తల లచ్చాపాత్రుడు



చింతకాయల అయ్యన్నపాత్రుడు



కిల్లాడ రామ్మూర్తి నాయుడు


వేచలపు శ్రీరామమ్మూర్తి


రాజాసాగి-సూర్య నారాయణరాజు


రాజాసాగి కృష్ణమూర్తిరాజు


బోళెం గోపాత్రుడు


బోళెం ముత్యాలపాప

- నర్సీపట్నం, పాయకరావుపేట ద్విసభ్య నియోజకవర్గంగా ఉన్నప్పుడు 1952 సంవత్సరంలో నర్సీపట్నం నుంచి కిల్లాడ రామ్మూర్తినాయుడు, పాయకరావుపేట నుంచి రాజాసాగి సూర్యనారాయణరాజు పోటీ చేసి ఎమ్మెల్యేలుగా శాసనసభలోకి ఒకేసారి అడుగుపెట్టారు.
- రాజాసాగి సూర్యనారాయణరాజు తర్వాత తంగేడు రాజుల కుటుంబంలో రాజాసాగి కృష్ణమూర్తిరాజు మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి 1989లో ఒకసారి విజయం సాధించారు. అదే తంగేడు రాజుల కుటుంబానికి చెందిన రాజాసాగి రామచంద్రరాజు రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎ ట చేశారు.
- 1952లో ఎమ్మెల్యేగా చేసిన కిల్లాడ రామ్మూర్తినాయుడు మనమడు (కుమార్తె కొడుకు) వేచలపు శ్రీరామ్మూర్తి 1985, 1996లో రెండుసార్లు పోటీ చేసి ఒకసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తాత కిల్లాడ రామ్మూర్తినాయుడు ఎమ్మెల్యేగా చేసినందున తాను కూడా ఎమ్మెల్యేగా ఎన్నికవ్వాలని వేచలపు శ్రీరామ్మూర్తికి బలమైన కోర్కె ఉండేదట. 1996లో జరిగిన పార్లమెం టు ఎన్నికలలో పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు చింతకాయల అయ్యన్నపాత్రుడు అనకాపల్లి ఎంపీగా పోటీ చేయాల్సి వచ్చింది. ఎమ్మెల్యే స్థానానికి ఆయన రాజీనామా చేసి అనకాపల్లి ఎంపీగా పోటీ చేశారు. అప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో ఉన్న వేచలపు శ్రీరామ్మూర్తిని టీడీపీలో చేర్చుకొని నర్సీపట్నం ఎమ్మెల్యేగా పోటీ చేయించగా, ఆయన గెలుపొందారు.
- ఏకసభ్య నియోజకవర్గంగా నర్సీపట్నం ఆవిర్భవించిన తర్వాత 1962 సంవత్సరంలో తొలిసారి జరిగిన శాసనసభ ఎన్నికలలో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా రుత్తల లచ్చాపాత్రుడు..కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన రాజాసాగి సూర్యనారాయణరాజుపై విజయం సాధించారు. ఆయన మనమడు చింతకాయల అయ్యన్నపాత్రుడు 1983లో టీడీపీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేసి తంగేడు రాజుల కుటుంబానికి చెందిన రాజా సాగి రామచంద్రరాజుపై విజయం సాధించారు. తర్వాత అయ్యన్నపాత్రుడు ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారు. పలు మార్లు మంత్రిగా పని చేశారు. తాజాగా జరుగుతున్న ఎన్నికలలో పదోసారి అయ్యన్న పాత్రుడు పోటీ చేస్తున్నారు.
- 1977లో నర్సీపట్నం ఎమ్మెల్యేగా చేసిన బోళెం గోపాత్రుడు మనవరాలు బోళెం ముత్యాలపాప 2009లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. నియోజకవర్గం నుంచి తొలి మహిళా ఎమ్మెల్యేగా అసెంబ్లీలోకి అడుగు పెట్టారు.

● నర్సీపట్నం